ONE click
ePaper
www.shanmukhavelugu.com

షణ్ముఖ
వెలుగు
SHANMUKHAVELUGU
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

RNI : APTEL / 2023 / 89152

Good for Health
Best for Readers
PL.NO.IR/RNP/SV/26/2026

సంపుటి : 03 సంచిక : 241
శనివారం 12 సెప్టెంబర్ 2026 పేజీలు 8 వెల : రూ.3
Printed by Ongole. Published From Ongle, Nellore, Guntur, Markapur, Bapatla.

అంతరిక్ష పరిశోధన ఫలాలు అందరికీ అందాలి

ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు

ఫ్రాన్స్ సదస్సులో వర్చువల్ ప్రసంగం



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, సెప్టెంబర్ 11)
సురక్షితమైన, సుస్థిరమైన, అంతర్జాతీయ న్యాయసూత్రాలకు కట్టుబడిన అంతరిక్ష రంగాన్ని భారత్ కోరుకుంటోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ▶2లో

స్థానిక ఎన్నికల్లో 100% స్ట్రైక్‌రేట్ సాధిస్తాం

భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్



(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 11)
రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు కూటమి పార్టీలు సమన్వయంతో ముందుకెళ్లి, వంద శాతం స్ట్రైక్‌రేట్‌తో విజయం సాధిస్తాయని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ పేర్కొన్నారు. విజయవాడలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఆయన విలేకరుల తో మాట్లాడారు. క్షేత్రస్థాయికి బృందాలను పంపి, స్థానిక ఎన్నికల్లో పోటీ చేయదలచిన అభ్యర్థుల ▶2లో




సీఎం మార్గనిర్దేశకత్వంతో ప్రాజెక్టులు పూర్తయ్యాయ్

(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 11)
'రాష్ట్రంలో సాగునీటి రంగంలో జరుగుతున్న నిశ్శబ్ద విప్లవాన్ని మనం గుర్తించలేదు. ఫలితాలను మాత్రమే చూశాం. వెలిగొండ ప్రాజెక్టు, పోలవరం ఎడమ ప్రధాన కాలువ ప్రాజెక్టుల ప్రారంభోత్సవాల సందర్భంగా ప్రజల్లో వెల్లివిరిసిన ఉత్సాహాన్ని మనం చూశామే తప్ప, దాని వెనుక జరిగిన నిరంతర కృషిని గమనించలేదు. ముఖ్యమంత్రి మార్గనిర్దేశకత్వం, జలవనరులశాఖ మంత్రి ఆధ్వర్యంలోని బృందం అవిశ్రాంత కృషి వల్లే ఆ ప్రాజెక్టులు సాధ్యమయ్యాయి. గత సంవత్సరం హంద్రీనీవా ప్రాజెక్టు 200 కి.మీ.కాలువను 100 రోజుల్లోనే వెడల్పు చేయడం, 400 కి.మీ.లకు లైనింగ్‌ను పూర్తి చేసిన ఘనత ముఖ్యమంత్రిది. చాపకింద నీరులా జరుగుతున్న గొప్ప కృషిని మనం చూడలేకపోతున్నాం.. చెప్పలేకపోతున్నాం.. కానీ జాతి గుర్తించింది. ఒక ఆంగ్ల పత్రిక ముఖ్యమంత్రిని వాటర్‌మ్యాన్‌గా అభివర్ణించింది' అని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కలెక్టర్ల సదస్సులో పేర్కొన్నారు. తాను ఆర్థిక మంత్రిగా బాధ్యతలు చేపట్టాక బడ్జెట్ రూపకల్పనపై నిర్వహించిన తొలి సమావేశంలోనే.. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా సాగునీటి ప్రాజెక్టులకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం నిర్దేశించినట్టు తెలిపారు. '30 ఏళ్ల క్రితం డ్రిప్ ఇరిగేషన్ అంటే ఎవరికీ తెలియదు. అప్పట్లోనే దానిపై అధ్యయనానికి ఒక బృందాన్ని చంద్రబాబు ఇజ్రాయెల్ పంపారు. దానిలో నేనూ ఉన్నాను. ఆ ప్రాజెక్టు మాకు గొప్పగా అనిపించింది. కానీ అప్పట్లో ఖర్చు బాగా ఎక్కువ. మీటరుకు రూ.16 ఖర్చయ్యేది. అయినా ఆ ప్రాజెక్టును అమలు చేసి తీరాలని, భవిష్యత్తులో ధరలు బాగా తగ్గుతాయని చంద్రబాబు చెప్పారు. అది రైతులకు ఎంతమాత్రం ▶2లో

ఏడాదిలో ఇళ్ల పట్టాలివ్వాల్సిందే

- అభ్యంతరం లేని ఇళ్ల పట్టాలన్నింటినీ క్రమబద్ధీకరించాలి
- వచ్చే మార్చికి 5.32 లక్షల గృహాలు పూర్తికావాలి: సీఎం
- కలెక్టర్ల సమావేశంలో సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్

(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 11)
రాష్ట్రంలోని అర్హులందరికీ ఏడాదిలోగా ఇళ్ల పట్టాలివ్వాల్సిందేనని అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. అనుభవంలో ఉంటూ అభ్యంతరం లేని ఇళ్ల పట్టాలన్నింటినీ క్రమబద్ధీకరించాలన్నారు. 10 రోజుల్లో ఈ జాబితాల్ని సిద్ధం చేయాలని ఆదేశించారు. 'వచ్చే మార్చికి పీఎంఏవై 1.0 పథకం కింద చేపట్టిన 5.32 లక్షల గృహాలు (టిడ్కోతో కలిసి) పూర్తిచేసి అందించాలి. ఇప్పటికే పీఎంఏవై-2.0 కింద కేంద్రం మంజూరుచేసిన 75వేల ఇళ్లతో పాటు త్వరలో మంజూరుకానున్న 1.50 లక్షల ఇళ్ల నిర్మాణాలను 2027 డిసెంబర్ నాటికి పూర్తిచేయాలి' అని స్పష్టం చేశారు. కలెక్టర్ల సదస్సులో గురువారం గృహనిర్మాణం, ఇళ్లపట్టాల క్రమబద్ధీకరణ, స్థలాల పంపిణీపై చర్చించారు. ఈ అంశాల్లో జాప్యంపై చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ఇప్పటికే కలెక్టర్ల సదస్సుల్లో మూడుసార్లు చెప్పినా అధికారులు, కలెక్టర్లు సీరియస్‌గా తీసుకోవడం లేదు. ఎంతమందికి ఇళ్ల పట్టాలు క్రమబద్ధీకరించాం? ఎందరికి ఉన్న లేఔట్లలోనే పట్టాలిచ్చి సర్దుబాటు చేశాం? ఎంతమందికి కొత్తగా పట్టాలిచ్చాం? అనేది ప్రతి కలెక్టర్ల సదస్సులో సమీక్షిస్తా. ఎక్కడెక్కడ ఎంతమంది ఇళ్లు కట్టుకున్నారు? ఇంకా ఖాళీ ▶2లో



జగన్ వర్సెస్ లోకేష్ ... పిక్చర్ మారుతోంది !



(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 11)
ఏపీలో రాజకీయ ముఖ చిత్రం మారుతోంది. ఇప్పటిదాకా చంద్రబాబు వర్సెస్ జగన్ అన్నట్లుగా ఏపీ రాజకీయం నడిచింది. ఇపుడు జగన్ వర్సెస్ లోకేష్ అన్నట్లుగా పిక్చర్ మారుతోంది. ఇంతకాలం లోకేష్ ని లైట్ తీసుకుంటూ వస్తున్న వైసీపీ కూడా ఇపుడు ఆయనే తమ ప్రధాన ప్రత్యర్థి భవిష్యత్తు అంతా ఆయనతోనే రాజకీయ యుద్ధం అని గ్రహించినట్లుగా కనిపిస్తోంది. అదే సమయంలో లోకేష్ సైతం నేరుగా జగన్ కే ప్రతీ సందర్భంలోనూ సవాల్ విసురుతున్నారు. ఒక లేటెస్ట్ గా మరో కీలక పరిణామం ఏంటి అంటే ఒకే రోజున అటు జగన్ ఇటు లోకేష్ సవాళ్ళు చేసుకున్నారు. లోకేష్ రాజీనామా చేయాలని అసెంబ్లీలో డీఎస్సీ మీద చర్చించాలని జగన్ సవాల్ చేస్తే మెగా డీఎస్సీని అద్భుతంగా నిర్వహించామని రానున్న కాలంలో ఏడాదికి మూడు వేల డీఎస్సీ ఉద్యోగాల వంతున మొత్తం 30 వేలను ఈ టెర్మ్ లో భర్తీ చేస్తామని లోకేష్ స్పష్టం చేశారు. దాంతో జగన్ వర్సెస్ లోకేష్ సరికొత్త రాజకీయ ఎపిసోడ్ కి చేరుకున్నట్లు అయింది. చేతనైతే నన్ను ఆపండి చూద్దాం : ఇదిలా ఉంటే జగన్ ప్రెస్ మీట్ పెట్టి మెగా డీఎస్సీలో అక్రమాలు అంటూ తీవ్ర విమర్శలు కూటమి ప్రభుత్వం మీద చేశారు. దానికి బదులు అన్నట్లుగా లోకేష్ ఒక రెండున్నర నిమిషాల వీడియో బైట్ ని వదిలారు. ఆంధ్ర ప్రజలకు నమస్కారం అంటూ విడుదల చేసిన దాంట్లో జగన్ ని కౌంటర్ చేస్తూనే డీఎస్సీ నిర్వహణలో ఏ తప్పూ లేదని స్పష్టం చేశారు. ▶2లో

ఆదాయానికి కొత్త ద్వారాలు తెరుస్తున్నాం



(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 11)
'రాష్ట్ర ఆదాయాన్ని పెంచేందుకు అనుసరిస్తున్న మార్గాన్ని మార్చుకున్నాం. నిర్మాణాత్మక మార్పులు తెచ్చాం. ఎక్కడ ఏం చేస్తే రాబడి పెరుగుతుందో చూడాలి. జిల్లాల తలసరి ఆదాయం పెరిగేలా కలెక్టర్లు పనిచేయాలి. విశాఖలో ఏర్పడ్డ అనుకూల వాతావరణం వల్ల అక్కడ జీఎస్‌డీపీ పెరిగింది. బాపట్ల జిల్లా అంతే. సూర్యలంక బీచ్‌ను ఎంత అభివృద్ధి చేస్తే అంతగా ఆ జిల్లాలో ఫలితం కనిపిస్తుంది. గోవాను మించి సూర్యలంకను అభివృద్ధి చేయవచ్చు. కొన్ని జిల్లాల్లో ఇంకా అవకాశాలను వినియోగించుకోవడం లేదు. కలెక్టర్లు ఆలోచనా విధానం



(షణ్ముఖ వెలుగు, అమరావతి, సెప్టెంబర్ 11)
బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం దక్షిణ ఒడిశా–ఉత్తరాంధ్ర తీర ప్రాంతాల్లో కేంద్రీకృతం కావడంతో ఏపీ ప్రభుత్వం అప్రమత్తమైంది. రానున్న మూడు రోజుల పాటు ఉత్తరాంధ్రలో మోస్తరు నుంచి భారీ వర్షాలు, దక్షిణ కోస్తాలో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ఎలాంటి నష్టం

అల్పపీడన ప్రభావంతో ఏపీలో వర్షాలు.. అప్రమత్తమైన ప్రభుత్వం

జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత అధికారులను ఆదేశించారు. వర్ష ప్రభావిత జిల్లాల్లో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసి, వాతావరణ హెచ్చరికలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేయాలని సూచించారు. తీర ప్రాంతాల్లో గంటకు 50 నుంచి 70 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నందున మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లొద్దని, ఇప్పటికే సముద్రంలో ఉన్నవారు సురక్షితంగా తీరానికి చేరుకోవాలని హోం మంత్రి సూచించారు. అత్యవసర సహాయం కోసం 112, 1070, 1800 425 0101 నంబర్లను సంప్రదించాలని ప్రభుత్వం తెలిపింది.

సీట్ల సర్దుబాటు ... 15న కూటమి పార్టీల మీట్ ?

(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 11)
ఏపీలో స్థానిక సంస్థల వేడి రాజుకుంది. అయితే సాధారణంగా ఎన్నికల్లో పోటీకి అభ్యర్థులు ముందుగా తమ ఆసక్తిని వ్యక్తం చేస్తారు. అలా కూటమిలోని మూడు పార్టీలలో ఔత్సాహికులు తమ అభిలాషను వ్యక్తం చేస్తున్నారు. అయితే అధికారికంగా ఎవరూ బయటకు చెప్పలేకపోతున్నారు. దానికి కూడా కూటమిగా ఉండడం. ఎవరికి వారుగా ముందుగా ప్రకటించుకోవద్దని తమ పార్టీల నాయకులకు కూటమి పార్టీల అధినాయకత్వాలు హెచ్చరించిన నేపథ్యం ఉంది. అదే సమయంలో సీట్లు ఎవరికి ఎంత శాతం అన్న లెక్క ముందు తేల్చుకోవాలని చూస్తున్నారు. ఐక్యంగా పోటీ చేయడానికే కూటమి పార్టీలు సూత్రప్రాయంగా నిర్ణయించాయి. దాంతో సర్దుబాటు కోసం సీట్ల విషయంలో చర్చకు మూడు పార్టీల అధినాయకత్వాలు కలిసి చర్చించడానికి సిద్ధపడుతున్నాయి.



పవన్ వస్తున్నారు :ఇక కూటమి పార్టీలలో ముఖ్యమైన మిత్ర పక్షం జనసేన. ఆ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ప్రకృతి వైద్యం ▶2లో



పోతే పోనీ...వైసీపీ నిబ్బరానికి జోహారు !

(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 11)
మహా కవి శ్రీశ్రీ రాసిన ఒక కవితలోని కొన్ని పక్తులు వైసీపీని చూస్తే గుర్తుకు వస్తే ఆశ్చర్యం లేదనే అంటారు. పోనీ, పోనీ, పోతే పోనీ సతుల్ సుతుల్ హితుల్ పోనీపోతే పోనీ రానీ రానీ వస్తే రానీ కష్టాల్, నష్టాల్ కోపాల్ తాపాల్ శాపాల్ రానీ అని మహా కవి రాశారు. ఈ కవిత సారం ఏమిటి అంటే కష్టాలు నష్టాలు ఎన్ని అయినా ఎదురు కానీ వాటిని దాటి ముందుకు అడుగులు వేయమని చెప్పే చైతన్యవంతమైన గీతం. బహుశా ఈ గీతాసారం వైసీపీకి బాగా నచ్చి ఉంటుంది. వైసీపీ కూడా ఏ కష్టం ఎదురైనా ఏ నష్టం వచ్చి తలుపు తట్టినా కూడా చలించేది ఉండదని అంటారు. మహా కవి కవిత మాదిరిగా నిబ్బరంగా అలా ముందుకు సాగిపోతుంది. ఆ పార్టీ అదే తన మొత్తం ప్రస్థానంలో నేర్చుకుంది. అలాగే ఈ రోజుకీ ఉంది.
కీలక నేతలు జారినా :వైసీపీ ఆవిర్భావం నుంచి ఎంతో మంది నాయకులు ఆ పార్టీలోకి వచ్చారు, వెళ్ళిపోయారు. ఎంతో మంది సెలిబ్రిటీలు చేరారు, వేనక్కి జారారు, పార్టీ పునాదుల నుంచి ఉన్న వారు, సొంత కుటుంబీకుల మాదిరిగా తరాలుగా ఉంటూ వచ్చిన వారు, ఇలా ఎంతో మంది వైసీపీకి బై బై చెప్పారు. దిగ్గజ నేతలు పోయినా వారి వల్ల ఆ జిల్లాలలో నష్టం వాటిల్లుతుందని తెల్సినా ▶2లో

మొదటిపేజీ తరువాయి

ఏడాదిలో ఇళ్ల పట్టాలివ్వాల్సిందే

స్థలాలెన్ని అనేది డ్రోన్‌తో సర్వే చేయించాలి' అని స్పష్టం చేశారు. ఇళ్ల నిర్మాణం డేటా పక్కగా లేదని మంత్రి మనోహర్ పేర్కొనగా... 10 రోజుల్లో డేటాను పక్కాగా రూపొందించాలని అధికారులను సీఎం ఆదేశించారు.

సమావేశానికి హాజరైన కలెక్టర్లు, ఉన్నతాధికారులు

స్థలాలు అందుబాటులో లేని చోట జీ+4 నిర్మాణాలు

'ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఇంటి నిర్మాణానికి గ్రామీణప్రాంత పేదలకు, పట్టణ ప్రాంతాల్లోని వారికి భూమి ఇస్తాం. ఎవరైనా తమ స్థలాలిచ్చి ప్రాంతాలవారీగా రెండు, మూడు సెంట్ల స్థలాన్ని కావాలని కోరుకుంటే వారిది తీసుకుని వీలును బట్టి అదే లేఔట్‌లో, లేదా వారు కోరుకున్నచోట సేకరణ చేసి స్థలాలివ్వాలి. పట్టణ ప్రాంతాల్లో స్థలాలు అందుబాటులో లేని చోట జీ+4 లేదా అంతకంటే ఎక్కువ అంతస్థుల్లో ఇళ్ల నిర్మాణం చేపట్టాలి' అని ఆదేశించారు. ఇళ్ల నిర్మాణాలు పూర్తయిన కాలనీల్లో మౌలికవసతుల కల్పన బాధ్యతను ఆయా శాఖలకు అప్పగించాలి. ఇప్పటికీ నిర్మాణాలు ప్రారంభం కాని లేఔట్లలోని వారికి రెండు, మూడు సెంట్ల భూములిచ్చి అక్కడే ఇళ్లు కట్టివ్వాలి. ఃఃః



ప్రకాశం



మార్కాపురం



బాపట్ల

షణ్ముఖ

వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు

తెలుగు దినపత్రిక

12.08.26 శనివారం

బ్యాంకు ఉద్యోగుల సమ్మె బాట

ఐదు రోజుల పని దినాలను ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్

ప్రభుత్వాలు దిగి రాకుంటే

ఈ నెల 28, 29, 30 తేదీలలో దేశవ్యాప్త సమ్మె

బ్యాంకు ఉద్యోగుల హెచ్చరిక



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, సెప్టెంబర్ 11)

ఐదు రోజుల బ్యాంకింగ్ ను వెంటనే అమలు చేయాలని పిఎల్ఐలో అక్రమాలు ఆసమానతలు విపక్షతను తక్షణమే తొలగించాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత బ్యాంక్ ఉద్యోగ సంఘాలు ఆధ్వర్యంలో బ్యాంకు ఉద్యోగులు సమ్మె నిర్వహించారు. స్థానిక నెల్లూరు బస్టాండ్ సమీపంలోని మున్సిపల్ ఓపెన్ ఆడిటోరియం స్థలంలో అఖిలభారత బ్యాంక్ యూనియన్ ఆధ్వర్యంలో ఒకరోజు సమ్మె శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిల భారత బ్యాంక్ యూనియన్ కన్వీనర్ రాజీవ్ రతన్ దేవ్ మాట్లాడుతూ బ్యాంకింగ్ రంగంలో ఉద్యోగులపై పనిభారం విపరీతంగా పెరిగిందని సిబ్బంది కొరత, పెరుగుతున్న వ్యాపార లక్ష్యాలు, డిజిటల్ బ్యాంకింగ్, నిరంతరం పెరుగుతున్న పరిపాలన బాధితులు మధ్య ఉద్యోగులుతో పనిచేస్తున్నారని తెలిపారు. ఈ పని భారం తప్పాలంటే ఐదు రోజులు బ్యాంకింగ్ విధానం అమలు చేయాలని వాళ్ళు కోరారు. పర్ఫామెన్స్ లింక్ ఇన్సెంటివ్ విధానం పై యూనియన్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిందని బ్యాంకుల అభివృద్ధి, లాభదాయకతలో ప్రతి ఉద్యోగి తనవంతు కృషి చేస్తున్నప్పటికీ పిఎల్ఐ విషయంలో అసమానతలు, అన్యాయం ఉండడం బాధాకరమని తెలియజేశారు. పిఎల్ఐ వ్యవస్థను పారదర్శకంగా న్యాయబద్ధంగా సామాన్లతో ప్రతిపాదిక అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. బ్యాంకింగ్ రంగంలో సాంకేతిక పరిజ్ఞానం విస్తృతంగా అందుబాటులోకి వచ్చిన నేపథ్యంలో ఐదు రోజుల పని దినాలను విధానాన్ని అమలు చేయుటకు అన్ని వసతులు అనుకూలంగా ఉన్నాయని అన్నారు. ఈ సందర్భంగా ఐదు రోజులు బ్యాంకింగ్ వెంటనే అమలు చేయాలని, పిఎల్ఐలు అక్రమాలు ఆసమానతలు తొలగించాలని, పిఎల్ఐ పారదర్శకత, న్యాయంగా ప్రకటించాలని, బ్యాంకు ఉద్యోగుల కృషికి తగిన గుర్తింపు ఇవ్వాలని (తరువాయి 4లో...)

వచ్చే వారం వరకు సాగర్ నీటిని విడుదల చేయండి

సీఎం చంద్రబాబును కోరిన ఎమ్మెల్యే ఏలూరి

జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడికి విజ్ఞప్తి

కలెక్టర్ల సమీక్షలో సీఎం దృష్టికి తీసుకెళ్లిన మంత్రి గొట్టిపాటి



(షణ్ముఖ వెలుగు, పర్చూరు, సెప్టెంబర్ 11)

పర్చూరు, అద్దంకి నియోజకవర్గాల్లో తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని చెరువులను నింపేందుకు నాగార్జునసాగర్ నీటి విడుదలను మరో వారం రోజుల పాటు పొడిగించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడిని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, మంత్రి గొట్టిపాటి రవికుమార్ కోరారు. ఎన్ఎస్పీ నీటి విడుదల షెడ్యూల్ శుక్రవారంతో ముగియనున్న నేపథ్యంలో.. క్షేత్రస్థాయిలో నెలకొన్న తాగునీటి అవసరాలను వారి దృష్టికి తీసుకెళ్లారు. ఇటీవల ప్రజాప్రతినిధుల కాంక్లేవ్‌లో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఈ అంశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి దృష్టికి తీసుకెళ్లారు. సాగర్ నీటి విడుదలను మరో వారం పాటు పొడిగించి పర్చూరు, అద్దంకి నియోజకవర్గాల్లోని చెరువులకు నీటిని అందించాలని కోరారు. తాజాగా కలెక్టర్లతో నిర్వహించిన సమీక్షలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ కూడా ఇదే అంశాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడిని కూడా సాగర్ నీటి విడుదలను పొడిగించేలా తక్షణ చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఏలూరి కోరారు. పర్చూరు, అద్దంకి నియోజకవర్గాల్లో ప్రస్తుతం తాగునీటి అవసరాల కోసం సాగర్ నీరు అత్యవసరంగా అవసరమని వివరించారు. సాగర్ నీటి విడుదలను మరో వారం రోజులు పొడిగిస్తే ఆయా ప్రాంతాల్లోని మరిన్ని చెరువులకు నీటిని మళ్లించి తాగునీటి అవసరాలను తీర్చడంతో పాటు భూగర్భ జలాల లభ్యతను మెరుగుపరిచే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. క్షేత్రస్థాయి పరిస్థితులను అధికారులు పరిశీలించి, అత్యవసరంగా నీరు అవసరమైన ప్రాంతాలకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు.వేసవిలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టడంతో పాటు అందుబాటులో ఉన్న నీటి

స్థానిక సంస్థల ఎన్నికల్లో 100% స్ట్రైక్ రేట్‌తో విజయం సాధించాలి

మార్కాపురం

ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, సెప్టెంబర్ 11)

స్థానిక సంస్థల ఎన్నికల్లో 100% స్ట్రైక్ రేట్‌తో విజయం సాధించామార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల గురించి మార్కాపురం జిల్లా కేంద్రమైన మార్కాపురం పట్టణంలోని ఏఎంసి ఆవరణలో జిల్లాలోని కీలక నాయకులతో ముఖ్య సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులరెడ్డి , మార్కాపురం జిల్లా పరిశీలకులు బీటీ నాయుడు హాజరై ముఖ్య నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ కలలో కూడా ఊహించనటువంటి మార్కాపురం ప్రత్యేక జిల్లా, వెలిగొండ ప్రాజెక్టు నుంచి నీటి విడుదల చేసి ఈ ప్రాంత ప్రజలకు ఎంతో మేలు చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి అందరం జన్మజన్మలకి రుణపడి ఉందామన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి సీటు గెలిపించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ బాబు లకు గిఫ్ట్‌గా ఇద్దామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విచ్చేసిన మార్కాపురం జిల్లాలోని తెలుగుదేశం నాయకులు హర్షధ్వానాల మధ్య మున్సిపల్ ఎన్నికలు, మండల ప్రాదిశిక ఎన్నికలు, సర్పంచ్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ విజయం సాధిస్తామని ప్రతినిధులు ప్రతిన బునారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులరెడ్డి, మార్కాపురం జిల్లా పరిశీలకులు బిటి నాయుడు, కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, గిద్దలూరు ఎమ్మెల్యే మత్తుమల అశోక్‌రెడ్డి, ఎర్రగొండపాలెం టిడిపి ఇంచార్జ్ గూడూరు ఎరిక్షన్ బాబు, క్లస్టర్ ఇన్చార్జిలు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు. (తరువాయి 4లో...)

ప్రకాశం జిల్లాకు దక్కిన అరుదైన గౌరవం

చెత్త నిర్మూలనలో ఒంగోలు నగరపాలక సంస్థ 'గ్రీన్ గోల్డ్' రికార్డు

కలెక్టర్ పి రాజాబాబు ప్రెజెంటేషన్ పై సీఎం చంద్రబాబు ప్రశంసల వర్షం



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, సెప్టెంబర్ 11)

ఎవిజయవాడలో శుక్రవారం నిర్వహించిన 8వ జిల్లా కలెక్టర్ల సదస్సులో ప్రకాశం జిల్లా ప్రతిపాదించిన వ్యర్థాల నిర్వహణ నమూనా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఒంగోలు నగర పాలక సంస్థ పరిధిలో వినూత్నంగా అమలు చేస్తున్న "వేస్ట్ టు వెల్త్ - సర్క్యులర్ ఎకానమీ" ప్రాజెక్టులోని ప్రతి దశను ప్రకాశం జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ పి రాజాబాబు సమగ్రంగా వివరించారు. పర్యావరణ పరిరక్షణతో పాటు స్థానిక సంస్థలకు రాబడి సమకూర్చే దిశగా ప్రకాశం జిల్లా యంత్రాంగం సాధించిన ఈ విజయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా అభినందించడమే కాకుండా, ఇతర జిల్లాలకు ఇదొక మార్గదర్శకమని కొనియాడారు. ఈ సదస్సులో కలెక్టర్ మాట్లాడుతూ ఒంగోలు నగరంలో ప్రతిరోజూ ఉత్పత్తవుతున్న 125 టన్నుల వ్యర్థాల పూర్తి వివరాలను వెల్లడించారు. అందులో 87.5 టన్నుల తడి చెత్త, 25 టన్నుల పొడి చెత్త, 3.75 టన్నుల ప్రమాదకర వ్యర్థాలు, 8.75 టన్నుల ఇనర్ట్ వ్యర్థాలు ఉంటాయి. డంపింగ్ యార్డ్ పై భారాన్ని తగ్గించేందుకు గాను బల్క్ వేస్ట్ జనరేటర్ల నుండి రోజుకు 3 టన్నులు, రైతు బజార్లు మరియు కొత్త కూరగాయల మార్కెట్ నుండి 8 టన్నులు, ఇళ్ల నుండి 76.5 టన్నులు, వాణిజ్య సముదాయాల నుండి 6 టన్నుల చొప్పున చెత్తను మూలం వద్దే వర్గీకరించి సేకరిస్తున్నామన్నారు. అలాగే, గతంలో కొండలా పేరుకుపోయిన 'లెగసీ వేస్ట్' నిర్మూలనలోనూ అసాధారణ పురోగతి సాధించి, జూన్ 2025 నుండి ఇప్పటివరకు సుమారు 1,85,691 మెట్రిక్ టన్నుల చెత్తను విజయవంతంగా క్లియర్ చేశామని, ప్రస్తుతం 1,37,090.5 మెట్రిక్ టన్నుల వ్యర్థాలు మాత్రమే మిగిలి ఉన్నాయని తెలిపారు. సేకరించిన తడి చెత్తను రవాణా చేసి కంపోస్ట్ యార్డులో క్రషింగ్ ద్వారా బెడ్‌లుగా తయారు చేసిన తర్వాత, బయోవిజార్డ్ అనే మైక్రోబయల్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. ఎంజైమ్‌లు, ఎస్సెన్షియల్ ఆయిల్స్, అవసరమైన పోషకాలతో కూడిన ఒక కిలో మైక్రోబ్స్ పౌడర్‌ను 200 లీటర్ల నీటిలో కలిపి 8 గంటలు ఉంచడం ద్వారా జీవం పోసుకునే ఈ సూక్ష్మజీవులు తడి చెత్తను వేగంగా తినివేసి, పోషకాలతో కూడిన కంపోస్ట్‌గా మారుస్తాయని పేర్కొన్నారు. రూ. 12,800 విలువైన ఒక కేజీ పౌడర్‌తో 40 టన్నుల తడి చెత్తను ప్రాసెస్ చేసి 25 నుండి 28 టన్నుల నాణ్యమైన కంపోస్ట్‌ను తయారు చేయవచ్చని, ఇది దుర్వాసన, ఈగల బెడదను పూర్తిగా నివారిస్తుందని వివరించారు. ఈ విధంగా తయారుచేసిన ఆర్గానిక్ కంపోస్ట్‌ను ఒంగోలు నగరపాలక సంస్థ తరపున గ్రీన్ గోల్డ్ అనే పేరుతో బ్రాండింగ్ చేశామని తెలిపారు. కిలో రూ.10 చొప్పున విక్రయించడం ద్వారా నెలకు రూ.2.5 లక్షల నుండి రూ.2.8 లక్షల వరకు ఆదాయం రాబడుతున్నామని పేర్కొన్నారు. ఈ ఎరువు నాణ్యతను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వ్యవసాయ శాఖ బయో ఫెర్టిలైజర్ అండ్ ఆర్గానిక్ ఫెర్టిలైజర్ క్వాలిటీ కంట్రోల్ లాబొరేటరీ (నెల్లూరు)తో పాటు, కేంద్ర ప్రభుత్వ అగ్మార్క్ ఆమోదం పొందిన మహారాష్ట్రలోని 'నిఖిల్ అనలిటికల్ అండ్ రీసెర్చ్' సంస్థలు క్షుణ్ణంగా పరీక్షించి ధృవీకరించాయన్నారు. ప్రస్తుతం ఈ 'గ్రీన్ గోల్డ్' ఎరువును పైలట్ ప్రాజెక్ట్‌గా నగరంలోని పార్కులు, రోడ్డు డివైడర్లు, బెర్రస్ గార్డెనింగ్, సేంద్రీయ వ్యవసాయంలో పునర్వినియోగిస్తూ, చెత్త నుండి సంపద సృష్టిస్తూ విజయవంతంగా 'సర్క్యులర్ ఎకానమీ'ని అమలు చేస్తున్నామని కలెక్టర్ సభకు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏవి కూడా ప్రెసెంట్ చేశారు.



పింఛన్ల కోసం వచ్చే వారిని తిప్పుకుంటే ఇబ్బందులు తప్పవు

సచివాలయ వెల్ఫేర్, డిజిటల్ అసిస్టెంట్లను హెచ్చరించిన ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు




(షణ్ముఖ వెలుగుస్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, సెప్టెంబర్ 11)

పింఛన్ల కోసం వచ్చే వారిని తిప్పుకుంటే ఇబ్బందులు తప్పవని సచివాలయ వెల్ఫేర్, డిజిటల్ అసిస్టెంట్లను ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు హెచ్చరించారు. ఎన్టీఆర్ సామాజిక భద్రత పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకునేందుకు వచ్చే అర్హులైన ప్రజలను సాకులు చూపించి వెనక్కి పంపించొద్దని సిబ్బందిని ఆదేశించారు. పింఛన్ల దరఖాస్తులకు ఈనెల 16వ తేదీ వరకు అవకాశం ఉన్నందున సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. ఒంగోలు అంబేద్కర్ భవన్‌లో ఒంగోలు నగరం, ఒంగోలు రూరల్, కొత్తపట్నం మండలాలకు చెందిన సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లు, డిజిటల్ అసిస్టెంట్లతో ఎమ్మెల్యే దామచర్ల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా

బ్యాంకు ఉద్యోగుల సమ్మె బాట









(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 11)

డిమాండ్ చేశారు. బ్యాంకు ఉద్యోగులు న్యాయం డిమాండ్ల పరిశీలించాలని కోరారు. లేని పక్షంలో ఈ నెల 28, 29, 30 తేదీలలో భారీ ఎత్తున సమ్మె నిర్వహిస్తామని తెలియజేశారు. సమ్మెలో ఎస్బిఐ ఆఫీసర్స్ లీడర్ శ్రీనివాస్, ఇండియన్ బ్యాంక్ ఆఫీసర్స్ లీడర్ రాజేష్ కన్నా, నాయకులు రవి ప్రకాష్, ఎస్బిఐ ఎన్సీబీ ఈ లీడర్ వెంకట్‌రెడ్డి, ప్రకాశం జిల్లా బ్యాంక్ యూనియన్ ప్రెసిడెంట్ సుబ్బారావు, కెనరా బ్యాంక్ లీడర్స్ కిషోర్‌రెడ్డి, రఘు, ఏడుకొండలు, బ్రహ్మనాయుడు, ఇండియన్ బ్యాంకు నాయకులు ఉమా శంకర్, కేవిబి నాయకులు కృష్ణారెడ్డి, డిఈఎఫ్ఐ నాయకులు సురేంద్ర, తదితరులు సమ్మెకు నాయకత్వం వహించారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో 100% స్ట్రైక్ రేట్‌తో విజయం సాధించాలి



పింఛన్ల కోసం వచ్చే వారిని తిప్పుకుంటే ఇబ్బందులు తప్పవు వచ్చే వారం వరకు సాగర్ నీటిని విడుదల చేయండి

ఎమ్మెల్యే దామచర్ల జనార్థన్‌రావు మాట్లాడుతూ అవసరమైతే రాత్రి వేళల్లో కూడా పనిచేసి ప్రజలకు సేవలందించాలని సూచించారు. “తక్కువగా పనిచేద్దాం.. ఇంటికి వెళ్దాం” అనే ఆలోచనను పక్కన పెట్టి సీరియస్‌గా, సిన్సియర్‌గా పనిచేయాలి అని ఆదేశించారు. పింఛన్ల కోసం వచ్చే వారిని తిప్పుకుంటే ఇబ్బందులు తప్పవని హెచ్చరించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న బీఎల్ఓలు మహేష్, వాణి, మాధవరావులపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్లక్ష్యంగా పనిచేసే సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. దరఖాస్తుదారులకు అవసరమైన సర్టిఫికెట్లు అందించేందుకు సంబంధిత శాఖల అధికారులను స్వర్ణ వార్డులు, సచివాలయాలకు పంపించేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. (తరువాయి 4లో...)వనరులను సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు. సాగర్ నీటి విడుదల మరో వారం పొడిగిస్తే పర్యాచారు, అద్దంకి నియోజకవర్గాల్లోని మరిన్ని చెరువులకు నీరు చేరి తాగునీటి సమస్యకు గణనీయంగా ఉపశమనం లభిస్తుందని పేర్కొన్నారు.

శ్రీవారికి మేల్ చాట్ వస్త్రాలు సమర్పణ



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 11)

ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్దేశ్వరి పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి ఒంగోలుకు చెందిన తుర్లపాటి సాయిబాబు, విజయలక్ష్మి దంపతులు శుక్రవారం మేల్ చాట్ వస్త్రాలను సమర్పించారు. తుర్లపాటి సాయిబాబు దంపతులకు, కుటుంబ సభ్యులకు ఆలయ అర్చకులు, వేద పండితులు వేద ఆశీర్వచనంతో పాటు శ్రీవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. మేల్ చాట్ వస్త్రాలను సమర్పించిన తుర్లపాటి సాయి బాబు, విజయలక్ష్మి దంపతులను శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు సుశీలా దేవి, కార్యనిర్వహణ ధర్మకర్త సివి రామకృష్ణారావు, ధర్మకర్తలు ఆలూరు వెంకటేశ్వర రావు, ఆలూరు లక్ష్మీ కుమారి, తదితరులు అభినందించారు.





నారాయణ స్కూల్ నందు ముందస్తు వినాయక చవితి వేడుకలు

(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, సెప్టెంబర్ 11)

పట్టణంలోని స్థానిక నారాయణ స్కూల్ నందు ఘణంగ ముందస్తు వినాయక చవితి గ్రాండ్ పేరెంట్స్ డే వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రిన్సిపాల్ ఉల్లారెడ్డి మాట్లాడుతూ నేటి సమాజంలో చాలా మంది చిన్నారులకు గ్రాండ్ పేరెంట్స్ యొక్క ప్రాముఖ్యత తెలియదు అని ఉద్యోగాల వేటలో చాలా మంది వారివారి కుటుంబాలకు దూరంగా ఉండటం వలన చిన్నారులకు మంచి చెడుల గురించి వివరణ ఇచ్చే వారు దూరం అవుతున్నారు. అని తెలిపారు. అదేవిధంగా కొంత మంది గ్రాండ్ పేరెంట్స్ వారి కుటుంబానికి దూరంగా ఉండటం వలన చిన్నారులకు నైతిక విలువలు, కధలు, విలువలతో కూడిన మంచిచెడులు గురించి వివరణ ఇచ్చే వారి అవసరం ఎంతైనా ఉంది అని తెలిపారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వినాయకుని వేషధారణలో పాఠశాల చిన్నారులు అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఉల్లారెడ్డి, ఏజీయం జానకి రామిరెడ్డి, ఇన్‌ఛార్జిలు భద్రారెడ్డి, గౌస్య, రిహోని, స్కూల్ ఇన్చార్జిలు ఆంజనేయులు, ఉదయలక్ష్మి, చంద్రిక, పాఠశాల అడ్మిని(స్ట్రేటివ్ ఆఫీసర్ రవి నాయక్, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు, చంద్రయ్య, పాఠశాల సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.





పొగాకు నర్సరీల పై రైతులుకు అవగాహన

(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, సెప్టెంబర్ 11)

మండల కేంద్రమైన పొన్నలూరులో 26వ టొబాకో వేలం కేంద్రం వారు పొగాకు నర్సరీ రైతులకు అవగాహన కల్పించారు. దీనిలో భాగంగా పొగాకు బోర్డు సెక్రటరీ దివి వేణుగోపాల్ మాట్లాడుతూ నర్సరీ దశ నుంచే పంటలో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఆరోగ్యవంతమైన, నాణ్యమైన మొక్కలను మాత్రమే పొలాల్లో నాటాలని రైతులకు సూచించారు. నాణ్యత ఆధారంగా అధిక ధరలు పొందేందుకు అనుసరించాల్సిన సాగు పద్ధతుల పై రైతులకు అవగాహన కల్పించారు. నాణ్యమైన పంట ఉత్పత్తి నియంత్రణ సాధించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిఎల్‌కె ప్రసాద్, శకుంతల, చంద్రశేఖర్, ఏ శ్రీనివాసరావు, బ్రిడ్జ్ భూషణ్, నాగరాజు, జి మనీషా, క్షేత్ర సహాయకులు, పొగాకు రైతులు పల్లపోతు సురేంద్ర, కల్లూరి చెంచురామయ్య, కంకణాలు శీను, మండల కృష్ణారావు, రమణయ్య, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ లో ప్రథమ బహుమతి గెలుచుకున్న జడ్పీహెచ్ఎస్ భీమవరం విద్యార్థులు





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 11)

స్థానిక గవర్నమెంట్ హై స్కూల్లో జరిగిన మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ లో భీమవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమ బహుమతి గెలుచుకోగా ఉలవపాడు గవర్నమెంట్ హై స్కూల్ విద్యార్థులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రామాయపట్నం విద్యార్థులు సంయుక్తంగా ద్వితీయ బహుమతిని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చాకిచర్ల విద్యార్థులు తృతీయ బహుమతిని గెలుచుకున్నారు. కాగా ఈ పరీక్ష నిర్వహణకు ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి పి వి రమణయ్య గారు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చాకిచెర్ల ప్రధానోపాధ్యాయులు జనార్దన్ గారు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భీమవరం ప్రధానోపాధ్యాయులు బండి సుబ్బారావు గారు, కరేడు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు గారు ఉపాధ్యాయులు ఆదిశేషయ్య శరత్, సుధాకర్, మేడికొండ భాస్కర్ విచ్చేసి పరీక్ష నిర్వహించి, విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు.

విద్యార్థులకు అభినందనలు...

చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో ప్రథమ బహుమతి గెలుచుకున్న భీమవరం విద్యార్థులు భారతి, జాహ్నవి, శ్రావ్యలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండి సుబ్బారావు ఉపాధ్యాయులు శివరాం, అంకయ్య, శ్రీధర్, మేడికొండ భాస్కర్, మస్తాన్ వలి, చిట్టిబాబు, వ్యాయామ ఉపాధ్యాయులు సుబ్బారావు, సిబ్బంది హనుమంతరావు, బుజ్జయ్యలు అభినందించారు.

భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో వినాయకచవితి జరుపుకోవాలి

ఎస్ఐ సూరెడ్డి రాజేష్



(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 11)

మండల ప్రజలందరూ వినాయక చవితి పర్వదినాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్ఐ సూరెడ్డి రాజేష్ తెలిపారు. శుక్రవారం పోలీస్ స్టేషన్‌లో నిర్వాహకులతో ఆయన మాట్లాడి వారికి పలు సూచనలు చేశారు. పండుగ పేరుతో శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే ఎవరినీ ఉపేక్షించేది లేదన్నారు. వినాయక మండపాల వద్ద డీజేల ఏర్పాటు పై నిషేధం ఉందన్నారు. ఎవరైనా నిబంధనలను ఉల్లంఘించి డీజేలు ఏర్పాటు చేస్తే నిర్వాహకుల పై కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. మద్యం సేవించి ఊరేగింపుల్లో లేదా మండపాల వద్ద అల్లర్లు సృష్టించినా, విధ్వంసాలకు పాల్పడినా ఎంతటి వారినైనా సరే ఉపేక్షించే ప్రసక్తే లేదన్నారు. ఉత్సవాల నిర్వహణలో పోలీసుల సూచనలను, నిబంధనలను ప్రతి ఒక్కరూ తూచా తప్పకుండా పాటించాలని తెలిపారు. మండల ప్రజలందరూ పోలీసుల సహకారంతో పండుగను ప్రశాంతంగా, సామరస్యపూర్వకంగా జరుపుకోవాలని సూచించారు. శాంతిభద్రతల రక్షణ కోసం ప్రతి ఒక్కరూ నిబంధనలను పాటించి పోలీసులకు సహకరించాలన్నారు. ఇప్పటి వరకు మండలం మొత్తం 40 మంది వినాయక చవితి మండపాల ఏర్పాటుకు దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు.

విజయవంతంగా ముగిసిన పొదిలి డివిజన్ చెకుముకి ప్రతిభా పరీక్షలు



(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టంబర్ 11)

జన విజ్ఞాన వేదిక సారథ్యంలో ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న చెకుముకి టాలెంట్ పరీక్షలు ఉమ్మడి ప్రకాశం జిల్లా ఉపాధ్యక్షులు దాసరి గురుస్వామి, కార్యదర్శి బి దేవప్రసాద్ ఆధ్వర్యంలో శుక్రవారం పొదిలి పట్టణంలోని పెన్షనర్స్ అసోసియేషన్ భవనం నందు అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. ఈ మండల స్థాయి చెకుముకి ప్రతిభా పరీక్షకు పొదిలి, కొనకనమిట్ల, మర్రిపూడి మండలాల ప్రతిభా వంతులైన విద్యార్థులు 30 పాఠశాల నుండి 90 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ముందుగా పొదిలి మండల విద్యాశాఖ అధికారులు బి వెంకటేశ్వరరెడ్డి, నాగలక్ష్మి, జెవివి నాయకులు దాసరి గురుస్వామి, దేవప్రసాద్, పొదిలి తాలూకా విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఏ బాదుల్లా, కార్యదర్శి మదార్ వలి, పొదిలి మండల జెవివి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జె వెంకటేశ్వర్లు, గోనె శ్రీనివాసులు, మూడు మండలాల నుండి హాజరైన ఉపాధ్యాయులు ప్రశ్న పత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారులు బివి రెడ్డి, నాగలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మకతను, ఆలోచన శక్తిని, మేధాశక్తిని అభివృద్ధి పరచుటకు ఇలాంటి ప్రతిభా పరీక్షలు ఎంతగానో ఉపయోగపడతాయని కొనియాడారు. ఈ ప్రతిభా పరీక్ష కార్యనిర్వాహకులు దాసరి గురుస్వామి మాట్లాడుతూ విద్యార్థుల అభివృద్ధికి చెకుముకి టాలెంట్ పరీక్ష ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. తదుపరి విద్యార్థులకు ప్రతిభా పరీక్ష నిర్వహించారు. ఈ ప్రతిభ పరీక్షలో మొదటి స్థానం పొందిన వారు జిల్లా స్థాయిలో పాల్గొనుటకు అర్హులని దేవప్రసాద్ తెలిపారు.

మొదటి స్థానం పొందిన విజేతలు పొదిలి మండలం ప్రభుత్వ విభాగంలో బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు, ప్రైవేటు విభాగంలో ఆల్ఫా ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు, కొనకనమిట్ల మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మిట్ల విద్యార్థులు ప్రథమ స్థానం పొందగా ప్రైవేటు విభాగం నుండి ఎవరు పాల్గొనలేదు. మర్రిపూడి మండలం లో ప్రభుత్వ విభాగం నుండి కూచిపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రైవేటు విభాగం నుండి ఆల్ఫా ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు విజేతలుగా నిలిచి సత్తా చాటారు. ద్వితీయ స్థానంలో పొదిలి మండలం నుండి కంభాలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, గీతాంజలి ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు, సన్ షైన్ ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు, కొనకనమిట్ల మండలం నుండి మర్రిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, మర్రిపూడి మండలం నుండి కాకర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, గీతాంజలి ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు ద్వితీయ స్థానంలో విజేతలుగా నిలిచారు. ఈ ప్రతిభ పరీక్షలో పాల్గొన్న విద్యార్థులందరికీ పొదిలి మానవతా సేవా సంస్థ కార్యదర్శి చిట్టెంశెట్టి వెంకట కృష్ణారావు, దాసరి గురుస్వామి విద్యార్థులు కావలసిన అన్ని రకాల వసతులు, భోజనం ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా వారిని ఈ కార్యక్రమానికి హాజరైన పలువురు నేతలు అభినందించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మర్రిపూడి మండలం జెవివి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి ఐజాక్ బాబు, ఆంజనేయ చౌదరి, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు మానవతా సేవా సంస్థ ఉమ్మడి ప్రకాశం జిల్లా పూర్వ అధ్యక్షులు కే ఎలమందరెడ్డి, చిట్టెంశెట్టి వెంకట సుబ్బారావు, హబీబుల్లా ఫౌండేషన్ చైర్మన్ కరీముల్లా బేగ్, పిఆర్టియు నాయకులు పిల్లి రమణారెడ్డి, పలువురు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.









వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని కలిసిన కేవీ రమణారెడ్డి, వై వెంకటేశ్వరావు



(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టంబర్ 11)

మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్సిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డిని వైసీపీ రాష్ట్ర కార్యదర్శులు కేవీ రమణారెడ్డి, వై వెంకటేశ్వరరావులు శుక్రవారం మర్యాదపూర్వకంగా తాడేపల్లిలోని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని నియోజకవర్గాల సమస్యలను వివరించి రాబోయే రోజులలో వైయస్ జగన్మోహన్‌రెడ్డి చేసిన అభివృద్ధి, సంక్షేమ పధకాలను విరివిగా ప్రజల్లోకి తీసుకువెళ్లి తిరిగి వైఎస్సార్సీపీ అధికారంలోకి రావడానికి తమ వంతు ప్రయత్నం, సహకారం గురించి తెలియజేసి తదుపరి కార్యాచరణ గూర్చి చర్చించారు.

అంగన్వాడి వన్ సెంటర్ నందు పోషకాహార మాసోత్సవాల కార్యక్రమం





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 11)

ఈ నెల 9వ తేదీ నుండి అక్టోబర్ 10వ తేదీ వరకు పోషకాహార మాసోత్సవాలు కార్యక్రమంలో భాగంగా ఉలవపాడు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ డి మాధవి లత ఆదేశాల మేరకు సూపర్వైజర్ రమాదేవి ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని అంగన్వాడీ సెంటర్ 1 లో 9వ పోషకాహార మాస ఉత్సవాలు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా గర్భవతులు, బాలింతలు, ఇతర తల్లులు అందరు పాల్గొన్నారు. వీరికి నూనె, చక్కెర, ఉప్పు గురించి, ఉప్పు ఎక్కువగా వాడకం వల్ల వచ్చే సమస్యల గురించి వివరించారు. అంగన్వాడీ వయసు పిల్లలకు పోషకాహారం ప్రోటీన్స్ పోషకాహారం బాగా అందించాలని తల్లులకు వివరించడం జరిగింది. అందులో మెదడు అభివృద్ధి 85% నుంచి 90% అభివృద్ధి చెందుతుందన్నారు. ఎప్పుడు వేడివేడి ఆహార పదార్థాలను పిల్లలకు అందించాలని, ఇందులో భాగంగా సూపర్వైజర్ రమాదేవి అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు అందించే తాజా వేడి వేడి పోషకాహారాన్ని గురించి వివరించారు. మొదటి 1000 రోజులు చాలా ముఖ్యమైనవి అని, తల్లులకు బాలామృతం గురించి వివరించారు. ఇందులో తల్లులు, పిల్లలు, గర్భవతులు, బాలింతలు, ఇతర తల్లులు, అంగన్వాడీ కార్యకర్తలు ఎం పద్మావతి, హేమలత, సహాయకురాలు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ కై ప్రతిఒక్కరూ మట్టి గణపతిని పూజించాలి



(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, సెప్టంబర్ 11)

గణపతి ఉత్సవాల సందర్భంగా ఏకో గణేష్ పేరిట చిన్నగంజాం జెడ్పీ హైస్కూలు విద్యార్థుల చేతులతో పర్యావరణ సంరక్షణకై వివిధ ఆకృతుల్లో రూపొందిద్దుకున్న బుజ్జి, బుజ్జి మట్టి గణనాథుల ప్రతిమలు అందరీ అబ్బురపరిచాయి. ప్రధానోపాధ్యాయులు కె శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పర్యా వరణ పరిరక్షణలో భాగంగా ప్రతిఒక్కరూ మట్టి గణపతిని పూజించాలన్నారు. వీటివల్ల పర్యావరణ పరిరక్షణ, నీటి కాలుష్యం నివారించబడుతుందన్నారు. కార్యక్రమం వలన విద్యార్థులకు పర్యావరణ అవగాహన ఏర్పడుతుందని తెలిపారు. మట్టి ప్రతిమలు తయారు చేసిన చిన్నారులను ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు.

స్థానిక ఎన్నికలలో గెలుపు లక్ష్యంగా పనిచేయాలి

బుర్రా మధుసూదన్ యాదవ్ పిలుపు

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, సెప్టంబర్ 11)



కందుకూరు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ శాసనసభ్యులు, కందుకూరు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ స్థాయి సమావేశంలో రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు, మండల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, స్థానిక సంస్థల ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తల సమన్వయమే ధ్యేయమన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సమాయత్తం కావాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అందరం సమష్టిగా పోరాడి విజయం సాధించాలని తెలిపారు. విస్తృత స్థాయి సమావేశానికి నాయకులు, కార్యకర్తల నుంచి విశేష స్పందన లభించిందన్నారు. చంద్రబాబు పాలన అంటేనే కుట్రలు, కుతంత్రాలతో నిండిపోయిందన్నారు. వైఎస్సార్సీపీ శ్రేణులను భయభ్రాంతులకు గురిచేసి అధికార బలం, పోలీసుల బల ప్రయోగం ఉపయోగించి ఎన్నికలు చేయాలని చూస్తున్నారు. కూటమి వేధింపులకు భయపడేది లేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యమన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేద నేను మన నాయకత్వం తోడుగా వుంటుందన్నారు. జగనన్నకు నియోజకవర్గంలోని మున్సిపాలిటీ, మండలాలను, పంచాయతీలను గెలిపించి కానుకగా ఇద్దామన్నారు. ఇక పై నియోజకవర్గంలో మండలాల వారీగా పార్టీ కార్యక్రమాలను వేగవంతం చేస్తామన్నారు. ముందుగా దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు మండల అధ్యక్షులు ఈదర రమేష్, వలెటివారిపాలెం మండల అధ్యక్షులు అనుమోలు లక్ష్మీ నరసింహం, లింగసముద్రం మండల అధ్యక్షులు నోటి వెంకటేశ్వర రెడ్డి, ఉలవపాడు మండల అధ్యక్షులు నన్నం పోతురాజు, జిల్లా నాయకులు తోకల కొండయ్య, రాష్ట్ర నాయకులు గణేశం గంగిరెడ్డి, అధికార ప్రతినిధులు ముప్పవరపు కిషోర్, బద్దిపూడి జయరావు, నియోజకవర్గ వివిధ విభాగాల అధ్యక్షులు నలమోతు చంద్రమౌళి, రావులకొల్లు బ్రహ్మానందం, యరమాల నాగభూషణం, మద్దసాని నవీన్, పాలవల్లి అమర్నాథ్ రెడ్డి, సయ్యద్ ఫజిల్, గొర్ల రమేష్, కర్పూరపు అశోక్, కాపులూరి మధుసూదన్, బద్దిపూడి ప్రభాకర్ రావు, ఉచ్చులూరి రవీంద్ర, చేవూరి శ్రీనివాసమూర్తి, వెలిచెర్ల ధన కోటేశ్వరరావు, గుత్తా గోపి, మర్లపాటి ఆదాం, వల్లెపు ఏడుకొండలు, కాకు వెంకటస్వామి, తుళ్లూరి ఆదిలక్ష్మి, దేవరకొండ ఆదిలక్ష్మి, కొత్తగొర్ల వసంత, జంపని అనురాధ తదితరులు, పాల్గొన్నారు.



జిల్లాస్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ పోటీలకు అర్హత సాధించిన చెన్నారెడ్డిపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు





(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, సెప్టంబర్ 11)


మండల జనవిజ్ఞాన వేదిక కన్వీనర్ విప్లవ కుమార్, కార్యదర్శి పి కోటి మోహన్లా ధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ పరీక్ష మండలంలోని ఏడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల నుండి 21 మంది విద్యార్థులకు మండల కేంద్రమైన తర్లుపాడులోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ టాలెంట్ టెస్టులో చెన్నారెడ్డిపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులైన సిహెచ్ శ్రీదివ్య, గాయత్రి, సింధూలతల టీం, అత్యధిక ప్రతిభను కనబరిచి, వి జేతలుగా నిలిచారు. దీంతో ఈ ముగ్గురు విద్యార్థినులు ఈ నెల 27వ తేదీన కనిగిరిలో జరగబోయే జిల్లాస్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్‌కు అర్హత సాధించినట్లు జనవిజ్ఞానవేదిక అధ్యక్ష, కార్యదర్శులు విప్లవ కుమార్, పి కోటి మోహన్లు తెలియజేశారు.

జల ప్రధాతలుగా లావు, జూలకంటి జోడి సువర్ణ అక్షరాలతో లిఖించేలా చరిత్ర సృష్టి

రూ.4 వేల కోట్లతో సాగు, తాగు నీటి ప్రాజెక్టులు మాచర్లలో మారుతున్న ప్రజల తలరాతలు







(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, సెప్టెంబర్ 11)

"ఎగువ పల్నాడు మొత్తం ఎటు చూసినా బీడులను తలపించే నెర్రెలిచ్చిన భూములు, దప్పికైతే ఆకాశంవైపు, ప్రభుత్వం అందించే వాటర్ ట్యాంకుల వైపు ఆశగా ఎదురుచూసే కళ్లు.. మాచర్ల నియోజకవర్గ ప్రాంత దుర్భర పరిస్థితికి అద్దంపడుతోంది" కూటమి ప్రభుత్వ రాకతో అటువంటి దయనీయ స్థితి నుంచి భావి తరాల భవిష్యత్తు తలరాతలు మార్చే దిశగా అడుగులు పడుతున్నాయి. ఏపీ వాటర్ మ్యాన్‌గా జాతీయ స్థాయిలో ముద్రవేసుకున్న విజనరీ లీడర్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సారధ్యంలో ఏడు దశాబ్దాలుగా పడకేసిన తాగు, సాగు నీటి ప్రాజెక్టులు రెండేళ్ల కాలంలో పరుగులు పెడుతున్నాయి.

సువర్ణ అక్షరాలతో లిఖించే చెరగని చరిత్ర..!

మాచర్ల నియోజకవర్గ చరిత్రలో గతంలో ఎన్నడూ లేని విధంగా తాగు, సాగు నీటి ప్రాజెక్టు పనులు పరుగులు పెడుతున్నాయి. ప్రాజెక్టుల నిర్మాణానికి అవసరమైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అనుమతులు, నిధుల తీసుకురావడం, కేటాయింపుల్లో జాప్యం లేకుండా వేగవంతం, పారదర్శకమైన పనుల పర్యవేక్షణ, అవినీతి రహిత కాంట్రాక్ట్ పనులు వంటివి ఒక క్రమ పద్ధతిలో పట్టుకురావడంలో ఎంపీ లావు, ఎమ్మెల్యే జూలకంటి లు విజయం సాధించారు. ఫలితంగా నియోజకవర్గానికి వేల కోట్ల ప్రాజెక్టులు క్యూ కట్టాయి. ఈ ప్రాజెక్టులన్నీ ప్రజల వర్తమాన, భవిష్యత్తు అవసరాలను దిశానిర్దేశం చేయనున్నాయి. ఏడు దశాబ్దాల కల... కలగానే మిగిలిపోకుండా.. జీవం పోస్తూ.. వరికపూడిశెల ఎత్తిపోతల ప్రాజెక్ట్ నిర్మాణానికి వడివడిగా అడుగులు పడుతున్నాయి. నిన్న (గురువారం) ఏపీ సచివాలయంలో జరిగిన ఉన్నత స్థాయి సమీక్షలో 36 ప్రాధాన్యతా ప్రాజెక్టుల్లో వరికపూడిశెలకు చోటు లభించడం ప్రాజెక్ట్ నిర్మాణ అవసరతా అంచనాలను మరింతగా పెంచాయి.. ప్రాధమికంగా జరగాల్సిన పనులపై ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు యంత్రాంగానికి నిర్దిష్ట సమయం నిర్దేశించారు. దీంతో.. ఇక వరికపూడిశెల ప్రాజెక్ట్ నిర్మాణానికి శంకుస్థాపనతో పనిలేదు... ప్రారంభోత్సవం డేట్ ఫిక్స్ చేయండి అన్న రీతిగా పనులు చకచక సాగేలా డైరెక్షన్ రానే వచ్చిందన్న ఆశాభావంలో ప్రజలు, ప్రజా ప్రతినిధులు ఒక అంచనకు వచ్చారు.

రూ.4 వేల 200 కోట్లతో సాగు,తాగు నీటి ప్రాజెక్టులు..!

వెల్దుర్తి మండలం, దమ్మర్లగొంది వద్ద వరికపూడిశెల ఎత్తిపోత ప్రాజెక్టు నిర్మాణం జరిగితే...ఇక్కడి ప్రజలు తీవ్రంగా ఎదర్కొనే సాగు, తాగునీటి కష్టాలకు శాశ్వత పరిష్కారం చూపవచ్చునని కోస్లా కమిటి 1950లో నివేదిక ఇచ్చింది. తరువాత 2019, ఫిబ్రవరి నెలలో ప్రాజెక్టు రూ.340.26 కోట్ల అంచనా నిధులతో ఫస్ట్ ఫేజ్ పనులను మేఘా ఇంజనీరింగ్ సంస్థకు అప్పగించింది ఆనాటి తెలుగుదేశం ప్రభుత్వం. కానీ, తరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వంలో ఈ ప్రాజెక్టు ఒక్కరూపాయి కూడా ఖర్చు పెట్టలేదు. కూటమి ప్రభుత్వ అధికారంలోకి రాగానే ఫారెస్ట్ క్లియరెన్స్‌కు రూ.14.05 కోట్లు, పైపులైన్ నెట్ వర్క్ కు అవసమైన భూ సేకరణకు రూ.63.14 కోట్ల నిధులను విడుదల చేసింది. మరోవైపు ప్రజల నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు వస్తున్న వినతులు మేరకు మొదటి ఫేజ్ లోనే వెల్దుర్తి, దుర్గి, మాచర్ల, కారంపూడి మండలాల పరిధిలోని దాదాపు 84,500 ఎకరాలకు సాగునీరు, 20 వేల మందికి తాగునీరు అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. అక్టోబర్ నెలాఖరు నాటికి అన్నీ అనుమతులతో పనులు ప్రారంభించే దిశగా అడుగులు పడుతున్నాయి. ప్రాజెక్టుకు కీలకమైన పర్యావరణ అనుమతులు, చట్టబద్దమైన క్లియరెన్సులు, ప్రజాభిప్రాయ సేకరణ వేగవంతం చేసి... సమగ్ర నివేదికలను వేగవంతం చేయాలని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అధికారులను ఆదేశించారు. అన్నీ అనుమతులతో సమగ్ర ప్రాజెక్ట్ రిపోర్ట్, ముందస్తు సాధ్యాసాధ్యత నివేదిక సిద్ధమైతే దాదాపు డిసెంబర్ నెలలో రూ.3 వేల 227 కోట్ల నిధులతో ప్రాజెక్ట్ పనులు ప్రారంభించే యోచనలో కూటమి ప్రభుత్వం ఉందని తెలుస్తోంది. మరోవైపు నిమోజకవర్గంలో ఇప్పటికే గ్రామీణ తాగునీటి అవసరాలకు జల్ జీవన్ మిషన్ ద్వారా రూ.800 కోట్లు, మాచర్ల పట్టణానికి అమృత్ స్కీం ద్వారా రూ.153.47 కోట్లు, రెండెళ్ళ తాగునీటి ఖర్చు చేసిన వేయం కలిపి మొత్తంగా దాదాపు రూ.1000 కోట్లకు పైగా ప్రభుత్వ ఖర్చు చేస్తోంది.

మాచర్లలో మారుతున్న ప్రజల తలరాతలు..!

మాచర్ల నియోజకవర్గంలో దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని అన్నీ రంగాలు కూటమి ప్రభుత్వంలో గాడినపడుతున్నాయి. మౌలిక వసతులు, సదుపాయాలకు పెద్దఎత్తున నిధులు కేటాయిస్తోంది రాష్ట్ర ప్రభుత్వం. మరోవైపు తాగు, సాగు నీటి ప్రాజెక్టుల నిర్మాణాలకు వడివడిగా అడుగులు పడుతున్నాయి. ఉపాధి రంగం కూడా పుంజుకునేందుకు దాదాపు 500 ఎకరాల్లో వెల్దుర్తి మండలం, పట్లవీడు వద్ద మెగా టెక్స్ టైల్ పార్క్ నిర్మాణం జరుగుతోంది. దీంతో పారిశ్రామికంగా నియోజకవర్గం బలమైన పునాదులు వేసుకుంటుంది. పల్నాడులో అత్యంత వెనుకబడి ప్రాంతాల్లో మాచర్ల నియోజకర్గంలో వస్తున్న, రాబోతున్న ప్రాజెక్టులన్నీ ప్రజల భవిష్యత్తు తలరాతలు మార్చడంలో ఎటివంటి అతిశయోక్తి లేదన్నది అక్షర సత్యం.

అంగరంగ వైభవంగా ఆర్మీ శ్రీను కు ఘన సన్మానం





(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, సెప్టెంబర్ 11)

రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పి శ్రీనివాసులు (ఆర్మీ శ్రీను) దంపతులను మార్కాపురం మండలం బోడపాడు గ్రామ పాఠశాల ప్రస్తుత, పూర్వ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు గ్రామస్తులు ఎడ్ల బండి ని ప్రత్యేకంగా అలంకరించి గ్రామంలోని ప్రధాన వీధులలో అంగరంగ వైభవంగా ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఊరేగింపు కార్యక్రమంలో చిన్న పెద్ద తేడా లేకుండా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు గ్రామస్తులంతా కలిసి ఉత్సాహంగా డీజే పాటలకు నృత్యం చేస్తూ ఆనందంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం పాఠశాల ఆవరణలో సన్మాన సభ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, వారి సోదరుడు కందుల రామిరెడ్డి, డిప్యూటీ డిఇఓ శ్రీనివాసులు, ఎంఈఓ లు రాందాస్ నాయక్, శార్వాణి లతో పాటు ప్రముఖులు, మేధావులు, ఉపాధ్యాయ యూనియన్ల నాయకులు, ఉపాధ్యాయులు హాజరై తమ అమూల్యమైన సందేశాన్ని విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు గ్రామస్తులకు వివరించారు. శాలువా పూలమాలలతో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పి శ్రీనివాసులు (ఆర్మీ శ్రీను) సార్ ను ఘనంగా సత్కరించారు. పాఠశాల ఆవరణలో సుమారు 1500 మంది విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు గ్రామస్తులకు భోజనాలు వడ్డించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ ఘన సన్మాన కార్యక్రమంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు స్వచ్ఛందంగా పాల్గొని దిగ్విజయం చేశారు.

నేడే జాతీయ లోక్ అదాలత్ సత్వర న్యాయం పొందండి

జిల్లా వ్యాప్తంగా 29 బెంచీల ఏర్పాటు
వైఎస్సార్ కడప జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ జి రామ గోపాల్



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, కడప, సెప్టెంబర్ 11)

నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ (న్యూఢిల్లీ), ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ (అమరావతి) ఆదేశాల మేరకు, వైఎస్సార్ కడప జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టులలో "జాతీయ లోక్ అదాలత్" నిర్వహించనున్నట్లు జిల్లా ప్రధాన న్యాయాధికారి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ జి రామగోపాల్, సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జి ఎస్ బాబా ఫక్రుద్దీన్ తెలిపారు. ఈ జాతీయ లోక్ అదాలత్ శనివారం ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతుంది. కక్షిదారుల సౌకర్యార్థం జిల్లా వ్యాప్తంగా మొత్తం 29 బెంచీలను ఏర్పాటు చేశారు. కడప 08 బెంచీలు, ప్రొద్దుటూరు 05 బెంచీలు, రాజంపేట 03 బెంచీలు, రాయచోటి 03 బెంచీలు, బద్వేల్ 02 బెంచీలు, సిద్ధవటం, మైదుకూరు, కమలాపురం, పులివెందుల, జమ్మలమడుగు, లక్కిరెడ్డిపల్లి, నందలూరు, రైల్వే కోడూరు ఒక్కొక్క బెంచి చొప్పున ఏర్పాటు చేశారు. సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సివిల్, కాంపౌండబుల్ క్రిమినల్, బ్యాంక్ రికవరీ, ఇన్సూరెన్స్, మోటారు వాహనాల ప్రమాద నష్టపరిహారం, లేబర్ డిపార్ట్‌మెంట్, చిట్ ఫండ్స్, ఇతర రాజీపడదగిన కేసులను కక్షిదారులు పరస్పర అంగీకారంతో రాజీ చేసుకోవచ్చని అధికారులు పేర్కొన్నారు. లోక్ అదాలత్ ద్వారా కేసులను పరిష్కరించుకోవడం వల్ల సమయం, డబ్బు ఆదా అవ్వడమే కాకుండా ఉచితంగా సత్వర న్యాయం లభిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయడానికి న్యాయవాదులు, రెవెన్యూ అధికారులు, బ్యాంక్, ఇన్సూరెన్స్, లేబర్ డిపార్ట్‌మెంట్, చిట్ ఫండ్ ప్రతినిధులు, రవాణా శాఖ, పోలీసు, ఇతర శాఖల అధికారులు పూర్తి సహకారం అందించాలని కోరారు. పూర్తి వివరాలకు 08562 258622, 244622 నెంబర్లను సంప్రదించాలన్నారు.

ఉత్తమ ప్రధానోపాధ్యాయురాలిగా అవార్డు పొందిన రాధికను అభినందించిన ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 11)

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి, విద్యార్థుల భవిష్యత్తుకు అంకితభావంతో పనిచేసిన వారికి ప్రభుత్వం గుర్తింపు ఇస్తుందని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు అన్నారు. ఒంగోలులోని పీవీఆర్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాధిక సేవలను ప్రభుత్వం గుర్తించి రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రధానోపాధ్యాయురాలిగా అవార్డుతో సత్కరించడం అభినందనీయమన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న రాధికకు పీవీఆర్ బాలుర ఉన్నత పాఠశాలలో ఘనంగా అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు రాధిక దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చేసిన పని ఎక్కడికీ పోదు.. దానికి ప్రతిఫలం తప్పకుండా వస్తుంది అనడానికి రాధికే నిదర్శనమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి రూ.36 వేల కోట్లు కేటాయించిందని, విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన భోజనం అందిస్తోందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. పీడీసీసీ బ్యాంక్ పర్సన్ ఇన్‌చార్జి డాక్టర్ కామేపల్లి సీతారామయ్య మాట్లాడుతూ పూర్వ విద్యార్థిగా రాధిక రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రధానోపాధ్యాయురాలిగా అవార్డు అందుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. చదువుతో పాటు క్రమశిక్షణను నేర్పితేనే విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకుంటారని పేర్కొన్నారు. ఒంగోలు మండల విద్యాశాఖ అధికారి కిషోర్ బాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సూపర్ బజార్ చైర్మన్ పల్లపోతు వెంకటేశ్వర్లు, ఒంగోలు టీడీపీ నగర అధ్యక్షుడు బండారు మదన్, మాజీ కార్పొరేటర్లు శాండిల్య, శైలజ, గురవయ్య, మాజీ కౌన్సిలర్ హరిబాబు తదితరులు పాల్గొన్నారు.



పొదిలి డివిజన్ చెకుముకి ప్రతిభా పరీక్షలలో ఆల్ఫా విద్యార్థుల విజయ దుందుభి



(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 11)

జన విజ్ఞాన వేదిక సారథ్యంలో ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న చెకుముకి టాలెంట్ పరీక్ష శుక్రవారం పొదిలి పట్టణంలోని పెన్షనర్స్ అసోసియేషన్ భవనం నందు అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. మండల స్థాయి చెకుముకి ప్రతిభా పరీక్షకు పొదిలి, కొనకనమిట్ల, మర్రిపూడి మండలాల ప్రతిభావంతులైన విద్యార్థులు 30 పాఠశాల నుండి 90 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ముందుగా పొదిలి మండల విద్యాశాఖ అధికారులు బివి రెడ్డి, నాగలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మకతను ఆలోచన శక్తిని, మేధాశక్తిని అభివృద్ధి పరచుటకు ఇలాంటి ప్రతిభా పరీక్షలు ఎంతగానో ఉపయోగపడతాయని కొనియాడారు. తదుపరి విద్యార్థులకు ప్రతిభా పరీక్ష నిర్వహించారు. పొదిలి మండలం ప్రైవేటు విభాగంలో ఆల్ఫా ఇంగ్లీష్ మీడియం మొదటి స్థానం సాధించి జిల్లాకు వి సురేంద్రరెడ్డి, ఉమామహేశ్వర్, ప్రణీత్‌లు ఎంపిక కావడం జరిగింది. విజేతలుగా నిలిచిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్ వేల్పుల వెంకట్ శుభాకాంక్షలు తెలిపి జిల్లా స్థాయిలో కూడా మంచి ప్రతిభ కనబరచాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ప్రిస్కిలా రాణి, సీనియర్ ఉపాధ్యాయులు శశికళ, ఏడుకొండలు, కోటారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పారదర్శకంగా పోలింగ్ స్టేషన్ల జాబితా సిద్ధం కమిషనర్ పర్వతనేని శ్రీధర్





(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, సెప్టంబర్ 11)

కనిగిరి పట్టణంలో 32 వార్డులకు సంబంధించి 42 పోలింగ్ స్టేషన్ల జాబితా పారదర్శకంగా తయారు చేసినట్లు మునిసిపల్ కమీషనర్ పర్వతనేని శ్రీధర్ తెలిపారు. శుక్రవారం పురపాలకసంఘం కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పోలింగ్ బూత్ జాబితాలో మార్పులు, చేర్పులు ఇతర విషయాల గురించి చర్చించడం జరిగింది. అనంతరం పోలింగ్ బూత్ జాబితా విషయంలో పలు సలహాలను వివిధ రాజకీయ పార్టీ తరపున కమీషనర్ దృష్టికి తీసుకుని వచ్చారు. అనంతరం కమీషనర్ శ్రీధర్ మాట్లాడుతూ పోలింగ్ బూత్ లకు సంబంధించి బిఎల్ఓ ల ద్వారా క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి అన్ని సదుపాయాలు అందుబాటులో ఉన్నాయో లేదో తెలుసుకుని తగు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ మేనేజర్ పూర్ణిమ, ఆర్ఐ వెంకటేష్, టీపిబిఓ కృష్ణ, ప్లానింగ్ సెక్రటరీలు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

వెలిగొండ పునరావాస కాలనీల్లో వసతుల కల్పన వేగవంతం చేయాలి

తోకపల్లి, ఇడుపూరు 2 లేఅవుట్లను
ఆకస్మికంగా తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు
నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఆదేశం





(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, సెప్టంబర్ 11)

వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితుల కోసం నిర్మిస్తున్న పునరావాస కాలనీలలో మౌలిక వసతుల అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు సంబంధిత అధికారులను ఆదేశించారు. మార్కాపురం సమీపంలోని తోకపల్లి, ఇడుపూరు 2 పునరావాస లేఅవుట్లలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను ఆయన శుక్రవారం క్షేత్రస్థాయిలో విస్తృతంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ లేఅవుట్లలో అంతర్గత రహదారులు, తాగునీటి సబ్‌స్టేషన్, విద్యుదీకరణ, డ్రైనేజీ నిర్మాణాలు, ఇతర ప్రాథమిక వసతుల పురోగతి పై అధికారులతో సమీక్షించారు. నిర్వాసితులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల సౌకర్యాలను సత్వరమే అందుబాటులోకి తీసుకురావాలని, పనుల్లో నాణ్యతా ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు. నిర్దేశిత గడువులోగా పనులన్నీ పూర్తి చేసి, ఆవాసాలను లబ్ధిదారులకు అందజేయడానికి చర్యలు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్‌తో పాటు మార్కాపురం ఆర్డీవో వెంకట శివరామిరెడ్డి, వెలిగొండ ప్రాజెక్ట్ సూపరింటెండెంట్ ఇంజనీర్ (ఎస్ఈ) అబుతాలిం, తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీ బాలికల భద్రత, ఆరోగ్యం పై ప్రత్యేకదృష్టి

రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు కెజి వెంకట పద్మలత
విద్యార్థినుల భద్రత, ఆరోగ్య సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి
ప్రతి ఉపాధ్యాయురాలూ విద్యార్థుల గ్రూపును దత్తత తీసుకుని మార్గదర్శనం చేయాలి
సమస్యలు ఎదురైతే '1098' టోల్ ఫ్రీ నంబర్‌ను సంప్రదించాలి





(షణ్ముఖ వెలుగు, మైదుకూరు, సెప్టంబర్ 11)

కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో విద్యార్థినుల భద్రత, ఆరోగ్య సంరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు కె జి వెంకట పద్మలత సూచించారు. మైదుకూరు పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాన్ని శుక్రవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల ఆవరణ, వంటగది, భోజనశాల, వసతి గదులు, మరుగుదొడ్లు, స్నానపు గదులను పరిశీలించి విద్యార్థినులకు కల్పిస్తున్న సౌకర్యాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, నాణ్యమైన తాగునీరు, మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని సిబ్బందిని ఆదేశించారు. పరిశుభ్రత విషయంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశమైన పద్మలత మాట్లాడుతూ విద్యార్థినులను చిన్న చిన్న బృందాలుగా విభజించి ప్రతి ఉపాధ్యాయురాలు ఒక బృందానికి బాధ్యత వహించేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. చదువులో వెనుకబడిన విద్యార్థినులను గుర్తించి వ్యక్తిగత శ్రద్ధతో బోధించాలని, ప్రతి విద్యార్థిని పాఠ్యపుస్తకాలను స్పష్టంగా, సంపూర్ణంగా చదివేలా ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. బాలికల ఆసక్తులకు అనుగుణంగా ప్రస్తుత నైపుణ్యాభివృద్ధి శిక్షణలతో పాటు మరిన్ని ఆధునిక నైపుణ్యాలను అందించాలని సూచించారు. ప్రతి ఉపాధ్యాయురాలు కొంతమంది విద్యార్థినులతో కూడిన ఒక బృందాన్ని దత్తత తీసుకుని, వారి చదువు, వ్యక్తిగత సమస్యలు, నైపుణ్యాభివృద్ధిపై నిరంతరం మార్గదర్శనం చేయాలని ఆదేశించారు. విద్యార్థినులతో నేరుగా మాట్లాడిన ఆమె వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలోని ఫిర్యాదుల పెట్టె, సూచనల పెట్టె నిర్వహణను పరిశీలించారు. పాఠశాలలో లేదా వసతి గృహంలో రక్షణకు సంబంధించిన ఏవైనా సమస్యలు ఎదురైతే భయపడకుండా వెంటనే 1098 చైల్డ్‌లైన్ టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి సహాయం పొందాలని బాలికలకు సూచించారు. బాల్య వివాహాలు, వేధింపులు, ఇతర బాలల హక్కుల ఉల్లంఘనలపై అప్రమత్తంగా ఉండాలని అవగాహన కల్పించారు. అనంతరం అంగన్‌వాడీ కార్యకర్తలతో సమావేశమైన పద్మలత, యుక్తవయస్సు గర్భధారణల నివారణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో బాల్య వివాహాల నిరోధానికి అప్రమత్తంగా పనిచేస్తూ, కౌమార దశ బాలికలకు ఆరోగ్యం, పోషకాహారం, రక్తహీనత నివారణ, బాలల హక్కులపై నిరంతరం అవగాహన కల్పించాలని చెప్పారు. బాలికల సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి అవసరమైన సహాయం, కౌన్సెలింగ్ అందేలా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా, శిశు సంక్షేమ, సాధికారిత అధికారి పి రమాదేవి, జిల్లా బాలల పరిరక్షణ అధికారి బి ఆర్ సుభాష్ యాదవ్, సమగ్ర శిక్ష డీఐఈ కోఆర్డినేటర్ కె వెంకట సుబ్బయ్య, సీడీపీవోలు, సంబంధిత శాఖల అధికారులు, కేజీబీవీ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ పర్యవేక్షకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జిల్లాలోని 21 మండలాలను కరవు ప్రాంతాలుగా గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలి

ఉపాధి హామీ పథకం పని దినాలను పెంచాలి
రైతులు, వ్యవసాయ కూలీలకు ఆదుకోవాలి
అధిక ధరలను తగ్గించాలి
సిపిఐ ధర్నాలో జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ డిమాండ్

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, సెప్టంబర్ 11)

ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడిన కరవు దృష్ట్యా జిల్లాలోని 21 మండలాలను కరవు ప్రాంతాలుగా గుర్తించి యుద్ధ ప్రాతిపదికపై సహాయక చర్యలు చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు జిల్లా పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్ఎల్ నారాయణ మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే నిత్యవసర వస్తువుల ధరలను తగ్గిస్తామని ఎన్నికల ముందు పదేపదే వాగ్దానం చేసిన ఎన్‌డిఏ కూటమి అధికారమనంతరం తగ్గించక పోగా మరోవైపు గణనీయంగా పెంచుకుంటూ పోతుందని విమర్శించారు. రోజు రోజుకు పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలతో సామాన్య ప్రజల కొనుగోలు శక్తి పడిపోయిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఒకవైపు లేనినో ప్రభావంతో జిల్లాలో కరవు ఛాయలు ఏర్పడ్డాయని అన్నారు. వర్షాల కోసం ఎదురు చూసిన రైతన్నకు చివరకు నిరాశే మిగిలిందని,దీంతో రైతులు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రైతులు, వ్యవసాయ కూలీలను ఆదుకునేందుకు ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికపై సహాయక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ఉపాధి హామీ పథకం పని దినాలను పెంచాలని, రైతుల రుణాలను రీ షెడ్యూల్ చేయాలని ఆయన కోరారు. జిల్లాలో కరవు ఛాయలు తీవ్ర స్థాయిలో నెలకొన్నప్పటికీ ఇటు ప్రజా ప్రతినిధులు,అటు ప్రభుత్వ యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం దుర్మార్గమైన చర్యని ఆయన అన్నారు. పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణం కోసం సర్వం త్యాగం చేసిన ముంపు గ్రామాల నిర్వాసితులకు ఇంకా చాల మందికి నేటికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ మంజూరు కాలేదని, దీంతో వారు అనేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, కావున తక్షణమే ప్యాకేజీ మంజూరు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు అందే నాసరయ్య, నియోజక వర్గ పార్టీ కార్యదర్శి ఎస్ కె. కాసిం, నాయకులు దొనకొండ కేశవరావు, గుండాల కాశయ్య, శంకర్, తదితరులు పాల్గొన్నారు.



బాలెనో కారును ఆవిష్కరించిన ఎమ్మెల్యే బి ఎన్ విజయ్‌కుమార్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టంబర్ 11)

ఒంగోలు నగరంలో గవర్నమెంట్ ఐటిఏ కాలేజీ ఎదురు జయలక్ష్మి ఆటోమోటివ్స్ నందు నూతన నెక్సా బాలోనో కార్‌ను సంతనూతలపాడు ఎమ్మెల్యే బి ఎన్ విజయ్‌కుమార్ రిబ్బన్ కట్ చేసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జి యం వై బి ప్రకాష్, బ్రాంచ్ మేనేజర్ సురేష్, ఉప్పుగుండూరి నాగేశ్వరరావు, పోతినేని శ్రీనివాసరావు, రాయపాటి శ్రీనివాసరావు, పెళ్ళాపోతు సాయి చరణ్, తదితరులు పాల్గొన్నారు.





దువ్వూరు మండలంలో వినాయక చవితి ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించాలి యస్ఐ జె ధనుంజయుడు





(షణ్ముఖ వెలుగు, మైదుకూరు, సెప్టంబర్ 11)

దువ్వూరు మండలం ప్రతి గ్రామంలో కూడా వినాయక చవితి పండుగను ప్రశాంత వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని దువ్వూరు యస్ఐ ధనుంజయుడు తెలిపారు. కడప జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు దువ్వూరు మండలాలలో వినాయక నిమజ్జనం సందర్భంగా పలు నిబంధనలు అమలు చేయడం జరుగుతుంది. నిమజ్జనం రోజున డీజేలు, ఆర్కెస్ట్రాలకు ఎలాంటి అనుమతి ఉండదు. పండుగ సందర్భంగా ఎలాంటి గొడవలు, అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రతి ఒక్కరూ సంయమనంతో వ్యవహరించాలని కోరారు. వాహనదారులు నిబంధనలు పాటించాలని, వినాయక స్వామివారి నిమజ్జన ఊరేగింపులో ట్రాక్టర్, లారీ, ఆటో తదితర వాహనాలను నడిపే డ్రైవర్లు తప్పనిసరిగా చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని కోరారు. వాహనాలను జాగ్రత్తగా నడుపుతూ ఎలాంటి ప్రమాదాలకు అవకాశం లేకుండా చూడాలన్నారు. విగ్రహం నిమజ్జనం పూర్తయ్యే వరకు నిర్వాహకులు, వాలంటీర్లు అక్కడే ఉండి భద్రతా చర్యలను పర్యవేక్షించాలన్నారు. వినాయక చవితి పండుగను ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా సోదరభావంతో, ప్రశాంతంగా నిర్వహించేందుకు దువ్వూరు మండల ప్రజలు, వినాయక ఉత్సవ నిర్వాహకులు పోలీసు శాఖకు సహకరించాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సుబ్బయ్య, హెడ్ కానిస్టేబుల్ వెంటటేశ్వర్లు, పోలీస్ సిబ్బంది, మండలంలోని వినాయక చవితి కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

విశ్వనాధపురంలో విస్తృతంగా ఇంటింటికి తెలుగుదేశం





(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 11)

విశ్వనాధపురంలోని కాలేజీ రోడ్డు నందు పొదిలి నగర పంచాయతీ క్లస్టర్ ఇన్‌ఛార్జి వరికుంట్ల అనిల్ (పండు) ఆధ్వర్యంలో విస్తృతంగా ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ జడ్పీటీసి సభ్యులు కాటూరి వెంకట నారాయణబాబు, మర్రిపూడి ఎంపిపి వాకా వెంకట్‌రెడ్డి, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి ఆవులూరి యలమందలు పాల్గొని ప్రతి వ్యాపార సముదాయానికి వెళ్ళి వారికి తెలుగుదేశం పార్టీ చేసిన పనులను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట పొదిలి పట్టణ టీడీపీ అధ్యక్షుడు ముల్లా ఖుద్దూస్, ఒంగోలు పార్లమెంట్ ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్, జిల్లా టిఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ బాషా, వీరిశెట్టి సురేష్, రామకోటయ్య, గిద్దలూరి శ్రీకాంత్, టీడీపీ యూత్ సభ్యులు ముల్లా మాషుక్, ఉస్మాన్, జిందు, పాండు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్
ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 11)

మంగమూరు రోడ్డు మర్రిచెట్టు దగ్గర సంతనూతలపాడు ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్ శుక్రవారం ప్రజా దర్బార్ నిర్వహించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని వెంటనే పరిష్కరించడమే ఈ దర్బార్ లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుండి మొత్తం 75 అర్జీలు అందాయి. ప్రతి ఒక్కరి అర్జీని స్వయంగా స్వీకరించిన ఎమ్మెల్యే వారి సమస్యలను వివరంగా తెలుసుకున్నారు. ముఖ్యంగా ఇళ్ల స్థలాలు, గృహ నిర్మాణ అనుమతులు, రేషన్ కార్డులు, కొత్త పెన్షన్లు వంటి అంశాలకు సంబంధించిన అర్జీలు అధికంగా రావడంతో, వెంటనే రెవెన్యూ అధికారులతో చర్చించి తక్షణ పరిష్కార చర్యలు చేపట్టారు.ఇతర విభాగాలకు సంబంధించిన సమస్యలపై సంబంధిత శాఖల అధికారులకు సూచనలు ఇవ్వగా, ఎక్కువశాతం సమస్యలు అక్కడికక్కడే పరిష్కారం చేశారు. ప్రజా సమస్యలను సాంకేతిక,ఆర్థికపరంగా పరిశీలించి వేగంగా పరిష్కరించేందుకు పని చేస్తానని ప్రజలకు ఎమ్మెల్యే విజయ్ కుమార్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ప్రజా ప్రతినిధులు ఉప్పుగుండూరు నాగేశ్వరరావు, అడక స్వాములు, మందపల్లి శ్రీనివాసరావు, పోతినేని శ్రీనివాసరావు (పిఎస్ఆర్), అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మార్కాపురంలో నూతనంగా
ఎస్సీ, ఎస్టీ జిల్లా నిఘా, పర్యవేక్షణ కమిటీ ఏర్పాటు

అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

ఈ నెల 18వ తేదీ సాయంత్రంలోగా దరఖాస్తులు అందజేయాలి

జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, సెప్టెంబర్ 11)

భారత ప్రభుత్వ గెజిట్ నిబంధనలను అనుసరించి మార్కాపురం జిల్లాలో షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ), షెడ్యూల్డ్ తెగల (ఎస్టీ) వర్గాలపై జరిగే అత్యాచార కేసుల పరిశీలన, నివారణ చర్యల పర్యవేక్షణ మరియు బాధితులకు భరోసా కల్పించే లక్ష్యంతో నూతనంగా 'జిల్లా నిఘా, పర్యవేక్షణ కమిటీ'ని ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కమిటీలో నాన్ అఫీషియల్ (అనధికారిక) సభ్యుల ఎంపిక ప్రక్రియ కోసం అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ అనధికారిక సభ్యులు 5 ఖాళీలు, ఎస్సీ, ఎస్టీయేతర సభ్యులు 3 ఖాళీలు ఉన్నాయన్నారు. ఎస్సీ, ఎస్టీ వర్గాల సంక్షేమం పై విశేష ఆసక్తి, పౌరహక్కుల పరిరక్షణ చట్టం, ఎస్సీ, ఎస్టీ (అత్యాచారాల నిరోధక) చట్టాల పై సంపూర్ణ అవగాహనతో పాటు నిస్వార్థ సామాజిక సేవా దృక్పథం కలిగిన అభ్యర్థులు ఈ పదవులకు అర్హులని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాతో పాటు ఇప్పటి వరకు నిర్వహించిన సామాజిక సేవా కార్యక్రమాల వివరాలు, విద్యార్హత, కుల, నివాస, నిరుద్యోగ ధృవీకరణ పత్రాల నకళ్లను జతచేసి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అభ్యర్థులు పూర్తి చేసిన దరఖాస్తులను ఈ నెల 18-09-2026 సాయంత్రం లోపు మార్కాపురం ఆర్డీవో కార్యాలయం పక్కన ఉన్న 'సహాయ సాంఘిక సంక్షేమ అధికారి కార్యాలయం'లో పనివేళల్లో స్వయంగా అందజేయాలని జిల్లా సాంఘిక, సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎన్ లక్ష్మా నాయక్ కోరారు. ప్రభుత్వ లేదా ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులు ఈ పదవులకు అనర్హులు. ఎంపికయ్యే సభ్యులకు ప్రభుత్వం నుండి ఎలాంటి గౌరవ వేతనం చెల్లించబడదని తెలిపారు.

స్థానిక పోరుకు
వైఎస్సార్‌సీపీ సమరశంఖం

కార్యకర్తలకు మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లె దిశానిర్దేశం

మైదుకూరు పార్టీ కార్యాలయంలో నాయకుల

శ్రేణుల విస్తృత స్థాయి సమావేశం

రాబోయే మున్సిపల్, స్థానిక సంస్థల ఎన్నికలకు వైఎస్సార్‌సీపీ శ్రేణులు సర్వసన్నద్ధం

కష్టపడే కార్యకర్తలకే భవిష్యత్తులో మొదటి ప్రాధాన్యత, సముచిత స్థానం

పార్టీ కేంద్ర కార్యాలయం నుండి 8,000 గుర్తింపు కార్డులు సిద్ధం

అధికారులు అధికార దుర్వినియోగానికి పాల్పడితే చూస్తూ ఊరుకోం

శెట్టిపల్లె హెచ్చరిక

(షణ్ముఖ వెలుగు, మైదుకూరు, సెప్టెంబర్ 11)

రాబోయే మున్సిపల్, స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఘనవిజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సన్నద్ధం కావాలని మైదుకూరు మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మైదుకూరులోని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ప్రధాన కార్యాలయంలో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహకాలపై కార్యకర్తలు, ముఖ్య నేతలతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు.

కార్యకర్తలే పార్టీకి మూలస్తంభాలు

8,000 ఐడెంటిటీ కార్డుల పంపిణీ : ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం రాత్రింబవళ్లు కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు వైఎస్సార్‌సీపీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ రోజు పార్టీ కోసం నిలబడి కష్టపడుతున్న ప్రతి కార్యకర్త శ్రమను మేము గుర్తిస్తున్నాం. రేపు మన పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నిజమైన నిబద్ధతతో పనిచేసిన కార్యకర్తలకే మొదటి ప్రాధాన్యత, సముచిత స్థానం, తగిన విలువ ఇస్తాం అని ఆయన భరోసా ఇచ్చారు. అలాగే నియోజకవర్గ పరిధిలోని వైఎస్సార్‌సీపీ కార్యకర్తల గుర్తింపు కోసం పార్టీ కేంద్ర కార్యాలయం నుండి సుమారు 8,000 ఐడెంటిటీ కార్డులు ఇప్పటికే చేరుకున్నాయని తెలిపారు. త్వరలోనే ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి ఈ గుర్తింపు కార్డులను కష్టపడి పనిచేసే కార్యకర్తలకు పంపిణీ చేస్తామని వెల్లడించారు. గ్రామ గ్రామాన పార్టీ యంత్రాంగాన్ని మరింత సమాయత్తం చేస్తున్నామని, రాబోయే స్థానిక పోరులో విజయం సాధించడానికి శ్రేణులన్నీ పూర్తి సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు.

అధికారులు నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు: ఎమున్సిపల్ మరియు స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో అధికారులు ఎవరైనా నిబంధనలు అతిక్రమించి, అధికార దుర్వినియోగానికి పాల్పడితే చూస్తూ ఊరుకోబోమని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అధికార పక్షానికి అనుకూలంగా ఏకపక్షంగా వ్యవహరిస్తూ, అక్రమాలకు సహకరించే అధికారుల తీరు పై ప్రత్యేక దృష్టి సారించామని హెచ్చరించారు. "చట్టాన్ని, నిబంధనలను పక్కనపెట్టి అధికారులు అధికార దుర్వినియోగానికి పాల్పడితే రేపు కాలం మారిన తర్వాత ప్రతి ఒక్కరూ జవాబు చెప్పుకోవాల్సిందే. తప్పు చేసిన అధికారులపై చట్టపరంగా తీవ్ర చర్యలు తీసుకుంటాం" అని రఘురామిరెడ్డి స్పష్టం చేశారు. అలాగే కూటమి ప్రభుత్వ వైఫల్యాలను, ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, స్థానిక పోరులో వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేసేలా కార్యకర్తలంతా సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నియోజకవర్గ పరిధిలోని మండలాల అధ్యక్షులు, మున్సిపల్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, భారీ సంఖ్యలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చెకుముకి సంబరాలు

(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, సెప్టెంబర్ 11)

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జన విజ్ఞాన వేదిక వారు మండల స్థాయి చెకుముకి సంబరాలు నిర్వహించారు. ఈ టాలెంట్ టెస్ట్‌కు ఆరు ఉన్నత పాఠశాల విద్యార్థులు, రెండు ప్రైవేటు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో చెన్ను పాడు ఉన్నత పాఠశాల విద్యార్థులు వి మహేశ్వరి, వెన్నపూస పావని, కే వినోద్ అలాగే ప్రవేట్ పాఠశాల కు చెందిన విద్యార్థులు ఎన్ బేబీ అక్షత, జి శ్యాం సాయిరెడ్డి, పి నిహారికలు ప్రథమ స్థానంలో నిలిచారు. ఎంఈఓ రవిచంద్రబాబు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకొని కష్టపడి చదివి అన్ని రంగాల్లో విజేతలుగా రాణించాలని విద్యార్థులు తెలిపారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 సుబ్బరామయ్య, ప్రధానోపాధ్యాయుడు వై వెంకటేశ్వరరావు, జన విజ్ఞాన వేదిక మండల అధ్యక్షుడు ఉన్నం వెంకట్రావు, డివిజన్ కార్యదర్శి మహబూబ్ బాషా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



కనిగిరిని కరువు మండలంగా ప్రకటించాలి
సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి పందిటి మోహన్



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, సెప్టెంబర్ 11)

రాష్ట్రవ్యాప్తంగా ఎలిని నో ప్రభావంతో వర్షాలు పడక కరువు తాండవం చేస్తుందని ప్రజలకు కనీస అవసరాలు తీరే పరిస్థితి కనిపించడం లేదని, ఉపాధి దొరకడం కష్టతరంగా మారిందని కనిగిరి నియోజకవర్గం లోని ఆరు మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని సిపిఐ కనిగిరి నియోజకవర్గం సహాయ కార్యదర్శి పందిటి మోహన్ కోరారు. శుక్రవారం కనిగిరిలోని ఎమ్మార్వో కార్యాలయం వద్ద సిపిఐ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం, చేతి వృత్తుదారుల సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించిన అనంతరం డిటి కి నియోజకవర్గాన్ని కరువు మండలాలుగా ప్రకటించాలని అర్జీ అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎలినోనిన్ ప్రభావంతో వర్షాలు పడటం లేదని అందులో భాగంగా కనిగిరి నియోజకవర్గంలోని 6 మండలాలు ఒక్క ఎకరా రైతులు సాగు చేయలేకపోతున్నారని ఎలిని న్ తో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కూలీలకు సరైన పని దొరకక పొట్ట చేత పట్టుకొని సుదీర ప్రాంతాలకు వలస వెళ్లసి ఉన్న పరిస్థితి ఉందని ఈ ప్రాంతం కరువు ప్రాంతం కనుక అనేకమంది బేలుదారి పనులకు ఇతర రాష్ట్రాలు వెళ్లి బతుకుతున్నారని కొద్దిపాటి మనది ఇక్కడ జీవిస్తున్నప్పటికీ వారికి కూడా జీవనోపాధి సరిగా దొరకటం లేదని వర్షాభావ పరిస్థితులలో జీవనం సాగించడం ఇబ్బందికరంగా కష్టతరంగా మారిందని ఈ పరిస్థితుల్లో అధిగమించేందుకు కరువు సహాయక చర్యలు చేపట్టాలని కరువు భృతిని ప్రకటించాలని మార్కాపురం జిల్లాలోనీ 21 మండలాలలో కరువు పనులను ప్రారంభించి ఉపాధి హామీ ద్వారా 200 రోజులు పని దినాలు కల్పించాలని ప్రతి మనిషికి 600 రూపాయలు కూలి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని పసుపసుకులకు దాన అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మీరావలి, భాజావలి, బ్రహ్మం, యేసయ్య, శేషాద్రి, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో వృద్ధురాలు మృతి
మృతదేహాన్ని మాయం చేసేందుకు రైతు ప్రయత్నం
రైతును అదుపులోకి తీసుకున్న పోలీసులు

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం,సెప్టెంబర్ 11)



మార్కాపురం మండలంలోని పడమటిపల్లె గ్రామంలో ఓ మహిళ విద్యుదాఘాతంతో గురువారం మృతిచెందింది. మార్కాపురం గ్రామీణ ఎస్ఐ వి వేమన తెలిపిన వివరాల మేరకు పడమటిపల్లె గ్రామానికి చెందిన రొడ్డ నారమ్మ (65) పశువుల మేత కోసం వీరి పొలానికి సమీపంలోనే ఉన్న గ్రామానికి చెందిన వెంకట సుబ్బారెడ్డి కంది పొలంలో ఉన్న గడ్డిని




కోయడానికి వెళ్లింది. పొలానికి చుట్టూ ఉన్న కంచెకు విద్యుత్తు సరఫరా ఏర్పాటు చేసుకున్నారు. ఈ విషయం తెలియని నారమ్మ పశువులకు మేత కోసమని పొలంలోకి వెళ్తున్న సమయంలో విద్యుత్తు తీగలను తాకి అక్కడికక్కడే మృతి చెందింది. ఈ విషయం తెలిసిన రైతు వెంకట సుబ్బా రెడ్డి ఘటనా స్థలానికి చేరుకుని విద్యుత్తు సరఫరా నిలిపేశాడు. మృతదే హాన్ని తనపొలంలో నుంచి పక్కన పడేశాడు. విషయం తెలుసుకున్న మృతురాలి బంధువులు, గ్రామస్థులు పోలీసులకు తెలిపారు. సీఐ అల్తాఫ్ హుస్సేన్‌తో పాటు తాను, తన పోలీసు సిబ్బంది ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. మృతదేహాన్ని శవపరీక్ష కోసం మార్కాపురం సర్వజన వైద్యశాలకు తరలించారు. రైతు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతురాలికి భర్త రాజయ్య, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. శుక్రవారం పోస్టుమార్టం నిమిత్తం తమ సొంత గ్రామంలో అంతక్రియలు ముగిశాయి.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

తౌషిక్ చావుకు కారకులైన చైతన్య నవోదయ యాజమాన్యాన్ని అరెస్టు చేయాలి

ప్రకాశం జిల్లా డీఈఓను సస్పెండ్ చేయాలి
చావు బతుకుల్లో ఉన్న తౌషిక్ తల్లి మౌలాబికి ప్రభుత్వం వైద్య చికిత్స చేయించాలి
తౌషిక్ కుటుంబానికి రూ.20 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి
దళిత నేత నీలం డిమాండ్



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, సెప్టెంబర్ 11)
తౌషిక్ చావుకు తల్లి మౌలాబి ఆత్మహత్య ప్రయత్నానికి కారకులైన సింగరాయకొండ చైతన్య నవోదయ యాజమాన్యాన్ని అరెస్టు చేయాలని స్కూలు యాజమాన్యంతో కుమ్మక్కైన ప్రకాశం జిల్లా డీఈవో ను సస్పెండ్ చేయాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. శుక్రవారం రాత్రి ఒంగోలు తౌషిక్ తల్లి చికిత్స కొరకు చేరిన సంఘమిత్ర ఆస్టర్ రమేష్ హాస్పటల్లో వద్ద విలేకరులతో మాట్లాడారు. ఫిబ్రవరి 14వ తేదీన సింగరాయకొండ నవోదయ చైతన్య కోచింగ్ స్కూల్లో కనిగిరి పట్టణానికి చెందిన తౌషిక్ అనే విద్యార్థి నీ చంపి కాలేజీ యాజమాన్యం ఆత్మహత్యగా చిత్రీకరించిందన్నారు. తౌషిక్ మరణం పై స్థానిక తెలుగుదేశం నాయకుల అండతో అప్పటి సింగరాయకొండ ఎస్సై మహేంద్ర తౌషిక్ తల్లి దండ్రులను బెదిరించాడన్నారు. తరువాత ఒంగోలు కలెక్టరేట్ వద్ద తౌషిక్ తల్లి దండ్రులు ఆందోళన చేస్తుంటే తాము మద్దతు ఇచ్చి అప్పటి డిఆర్ఓ ఓబులేసు ఒంగోలు డి.ఎస్.పి రాయపాటి శ్రీనివాసరావులతో చర్చించామన్నారు. మరుసటి రోజు జిల్లా జిల్లా కలెక్టర్ రాజాబాబు తౌషిక్ మరణం పై త్రీ మెన్ కమిటీని నియమించారన్నారు. డీఈవో రేణుక ఐసిడిఎస్ మరో అధికారి సింగరాయకొండ నవోదయ కోచింగ్ సెంటర్ ను పరిశీలించి ప్రభుత్వం నుండి అనుమతి లేదని నిర్ధారించారు. తరువాత తౌషిక్ తల్లిదండ్రులను బెదిరించి కేసు సాక్ష్యాలను తారుమారు చేసిన సింగరాయకొండ ఎస్ఐ మహేంద్రను బదిలీ చేశారన్నారు. తరువాత ఈ కేసును కందుకూరు సీఐ అన్వర్ భాషకు అప్పగించారు అన్నారు. తెలుగుదేశం నాయకుల కనుసన్నల్లో రెడ్డి సామాజిక వర్గం నిర్వహిస్తున్న నవోదయ చైతన్య కాలేజీ లో జరిగిన మైనార్టీ విద్యార్థి తౌషిక్ చావు రాష్ట్ర మంత్రి, అధికార పార్టీ ఎంపీ జోక్యంతో పక్కదారి పట్టిందన్నారు. అంతట మరలా తౌషిక్ తల్లి దండ్రులు ఆందోళనలతో ఈ కేసును నెల్లూరు అడిషనల్ ఎస్పీ విచారణకు ప్రభుత్వం అప్పగించింది. అప్పటినుండి రెడ్‌బుక్ రాజ్యాంగ నిర్మాత, విద్యాశాఖ మంత్రి లోకేష్ పర్యవేక్షిస్తున్న విద్యాశాఖలో జరిగిన ఈ అరాచక ఘటన పై ఏడు నెలలైనా నిందితులను అరెస్టు చేయలేదు. అలాగే ప్రకాశం జిల్లా డీఈవో రేణుక ప్రకటించినట్లు కోచింగ్ సెంటర్‌కు అనుమతులు లేవని నిర్ధారించిన కానీ లెక్కచేయకుండా కోచింగ్ యధావిధిగా పోలీసుశాఖకు, విద్యా శాఖకు సవాలు విసిరి రెచ్చిపోయిన రెడ్డి కోచింగ్ సెంటర్ నిర్వహిస్తున్నారు. బిడ్డను కోల్పోయి ఏమి చేయలేని స్థితిలో సింగరాయకొండ నవోదయ చైతన్య కోచింగ్ సెంటర్ మూసివేయాలని తౌషిక్ తల్లి మౌలాబి కొంతకాలంగా ఆందోళన చేస్తుంది. విదేశాలలో అగ్రకుల విద్యార్థులు ప్రమాదవశాత్తు చనిపోతే తీవ్రంగా స్పందించే ముఖ్యమంత్రి విద్యాశాఖ మంత్రులు తౌషిక్ మరణం పై స్పందించలేదు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన చైతన్య నవోదయ కోచింగ్ సెంటర్ నిర్వాహకులను అరెస్టు చేయలేదు. మానసిక వేదనతో కూటమి ప్రభుత్వ కులవివక్షకు కుమిలిపోయి తౌషిక్ తల్లి మౌలాబి గురువారం పోలీసుల సమక్షంలోనే గడ్డి మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించగా ఒంగోలు సంఘమిత్రలో చికిత్స కొరకు చేర్చి పరిస్థితి విషమించటంతో హైదరాబాద్ ఏఐజి హాస్పటల్ కు పంపించారు. శుక్రవారం సాయంత్రం మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య ఆధ్వర్యంలో మౌలాబి ని పరామర్శించడానికి వెళ్లగా మౌలాబీని హైదరాబాద్ మెరుగైన చికిత్స కోసం పంపించామని తెలిపారు. అంతట సంఘమిత్ర హాస్పిటల్ వద్ద తౌసిక్ మరణానికి కారకులైన వారిని అరెస్టు చేయాలని, డీఈవో రేణుకను వెంటనే సస్పెండ్ చేయాలని, తౌషిక్ కుటుంబానికి రూ.20 లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో మాదిగ సంక్షేమ సమితి కార్యదర్శి పట్రా బంగారం, మేడికొండ మురళి, దేవరపల్లి గోపి, తదితరులు ఉన్నారు.



జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహణ






(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, సెప్టెంబర్ 11)
మండలంలోని చిన్నగంజాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు శుక్రవారం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ ప్రస్నాపత్రాలను ప్రధానోపాధ్యాయులు కే శ్రీనివాసరెడ్డి, మండల జన విజ్ఞాన వేదిక అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నరసింహారావు, సుబ్బారావు సంయుక్తంగా ఆవిష్కరించారు. అనంతరం మండలంలోని ఆరు పాఠశాలలకు సంబంధించిన విద్యార్థినీ విద్యార్థులు ఈ పరీక్షలో పాల్గొన్నారు. పరిక్షలో ప్రైవేటు పాఠశాలల విభాగంలో సత్యం హై స్కూల్, ప్రభుత్వ పాఠశాలల విభాగంలో రాజు బంగారుపాలెం విద్యార్థులు విజేతలగా నిలిచి ఈనెల 27న జరిగే జిల్లాస్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ కు ఎంపికయ్యారు. ఈ పరోక్షలో మేరిట్ సాదించిన విద్యార్థులకు యుటిఎఫ్ స్టేట్ గౌరవాధ్యక్షులు శ్రీనివాసరావు, రాజుబంగారుపాలెం జేడ్పి హైస్కూలు ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు పోతురాజు చేతుల మేదగా పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు అందించారు. ఈ కార్యక్రమంలో ఇర్జి ప్రధాన ఉపాధ్యాయులు శ్రీలక్ష్మి, కోటిరెడ్డి, నాగేశ్వరరావు, ప్రసాదరావు, సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బొల్లాపల్లికి తాగునీటికి సాంబన్న భరోసా

ఎమ్మెల్యే చొరవతో ఎట్టకేలకు ఊరట
రూ.60.96 లక్షలు మంజూరు
మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం



(షణ్ముఖ వెలుగు, మార్టూరు, సెప్టెంబర్ 11)
బొల్లాపల్లి గ్రామస్థులకు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు చొరవతో తాగునీటి సమస్యకు ఎట్టకేలకు ఊరట లభించింది. గ్రామంలో పూర్తిస్థాయిలో అందుబాటులోకి రాని తాగునీటి పథకానికి ప్రభుత్వం రూ.60.96 లక్షలు మంజూరు చేసింది. దీంతో ప్రజల మంచినీటి కష్టాలు తొలగనున్నాయి. సుమారు 3,800 మంది ప్రజల తాగునీటి అవసరాలను తీర్చేందుకు ఈ నిధులతో అవసరమైన పనులు చేపట్టనున్నారు. 2009లో ప్రారంభమైన తాగునీటి పథకం వివిధ కారణాలతో పూర్తిస్థాయిలో వినియోగంలోకి రాలేదు. పైపులైన్ల ఏర్పాటు, ఇతర అనుబంధ పనులు పూర్తికాకపోవడంతో గ్రామస్థులు ఏళ్లుగా ఇబ్బందులు పడుతున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎమ్మెల్యే ఏలూరి ఈ సమస్యపై ప్రత్యేక దృష్టి సారించారు. శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడంతో పాటు సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేస్తూ నిధుల మంజూరుకు కృషి చేశారు. ఎమ్మెల్యే ఏలూరి చొరవకు ప్రభుత్వం స్పందించి తాజాగా రూ.60.96 లక్షలు మంజూరు చేయడంతో పథకం పనులకు మార్గం సుగమమైంది. దీంతో ఏళ్లుగా ఎదురుచూస్తున్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుందన్న ఆశ గ్రామస్థుల్లో నెలకొంది. నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుకు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.

వినాయక చవితి వేడుకలకు పటిష్ట భద్రతా చర్యలు

పీస్ కమిటీ సమావేశంలో పోలీసుల సూచనలు
డీజే అనుమతి కోరిన పెద్దలు
ఎస్పీ దృష్టికి తీసుకొని వెళ్తామన్న పోలీసులు






(షణ్ముఖ వెలుగు, కంభం, సెప్టెంబర్ 11)
వినాయక చవితి పండుగను కంభం మండలంలో ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు కంభం పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. వివిధ వర్గాల పెద్దలు, వినాయక ఉత్సవ నిర్వాహకులు సమావేశంలో పాల్గొన్నారు. మార్కాపురం ఓఎస్‌డీ నవజ్యోత్ మిశ్రా, డీఎస్పీ నాగరాజు, కంభం సీఐ మల్లికార్జున, ఎస్సై శివకృష్ణారెడ్డి సమావేశానికి హాజరై ఉత్సవ నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. వినాయక విగ్రహాల ప్రతిష్ఠాపన, భక్తి, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణలో పోలీసుల సూచనలు పాటించాలని, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పండుగను సోదరభావంతో నిర్వహించాలని కోరారు. కంభం మండలంలో వినాయక చవితి వేడుకలకు ప్రత్యేక గుర్తింపు ఉందని, ఆసియా ఖండంలోనే రెండవ అతిపెద్ద చెరువుగా పేరొందిన కంభం చెరువు వద్ద జరిగే నిమజ్జన కార్యక్రమాన్ని తిలకించేందుకు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు వచ్చే అవకాశం ఉందని పలువురు ఉత్సవ నిర్వాహకులు తెలిపారు. ఈ నేపథ్యంలో ఉత్సవాల్లో డీజే ఏర్పాటు చేసుకునేందుకు అనుమతి ఇవ్వాలని పోలీసులను కోరారు. దీనిపై పోలీసు అధికారులు జిల్లా ఎస్పీ దృష్టికి విషయాన్ని తీసుకెళ్తామని, అనుమతి లభిస్తే నిర్వాహకులకు సమాచారం అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా సీఐ మల్లికార్జున మాట్లాడుతూ వినాయక విగ్రహాలను మరీ ఎక్కువ ఎత్తులో ఏర్పాటు చేయకుండా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విగ్రహాల ఎత్తు తక్కువగా ఉంటే నిమజ్జన సమయంలో సులభంగా ఉంటుందని, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అలాగే కుల, మత భేదాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ పరస్పరం సహకరించుకుంటూ వినాయక చవితి వేడుకలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని కోరారు. నిమజ్జనం రోజున ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా చర్యలు, ప్రజల రద్దీ తదితర అంశాలపై పోలీసులు నిర్వాహకులకు అవగాహన కల్పించారు. నిమజ్జన కార్యక్రమం సజావుగా జరిగేందుకు చేపట్టాల్సిన కార్యాచరణ ప్రణాళికను వివరించారు. అనంతరం పోలీసు అధికారులు, ఉత్సవ నిర్వాహకులతో కలిసి కంభం చెరువు వద్దకు వెళ్లి వినాయక విగ్రహాల నిమజ్జన ప్రాంతాన్ని పరిశీలించారు. నిమజ్జనం సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, కార్యక్రమం సురక్షితంగా, ప్రశాంతంగా జరిగేలా అవసరమైన ఏర్పాట్లపై పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ మతాల పెద్దలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



తౌశిక్ మృతి ఘటన పై సమగ్ర విచారణ జరిపించాలి

విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యంపై చర్యలు తీసుకోవాలి
139 బీసీ కులాల జేఏసీ
రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు డిమాండ్



(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, సెప్టెంబర్ 11)
కొండేపి నియోజకవర్గంలోని సింగరాయకొండలో ఉన్న శ్రీ చైతన్య నవోదయ స్కూల్‌లో సుమారు ఆరు నెలల క్రితం 9వ తరగతి చదువుతున్న తౌశిక్ అనే విద్యార్థి అనుమానాస్పద పరిస్థి తుల్లో మృతి చెందిన ఘటనపై సమగ్ర విచారణ జరిపించి, వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు డిమాండ్ చేశారు. విద్యార్థి మృతి అనంతరం అతని తల్లిదండ్రులు తమ కుమారుడి మృతిపై అనుమానాలు వ్యక్తం చేస్తూ, పాఠశాల యాజమాన్యం మరియు కొంతమంది సిబ్బందిపై ఆరోపణలు చేస్తూ న్యాయం కోసం ఆందోళన చేస్తున్నారని ఆయన తెలిపారు. ఆరు నెలలు గడిచినా బాధిత కుటుంబానికి న్యాయం జరగకపోవడం అత్యంత బాధాకరమన్నారు. అదే విధంగా గత 20 రోజులుగా అనుమతి లేకుండా హాస్టల్ నిర్వహిస్తున్నారని ఆరోపణలు ఎదుర్కొంటున్న శ్రీ చైతన్య నవోదయ స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బాధిత కుటుంబ సభ్యులు పాఠశాల ఎదుట ప్రతిరోజూ నిరసన వ్యక్తం చేస్తున్నప్పటికీ విద్యాశాఖ అధికారులు స్పందించకపోవడం ఆందోళన కలిగించే విషయమన్నారు. అధికారుల నిర్లక్ష్యంతో తీవ్ర మనస్తాపానికి గురైన విద్యార్థి తల్లి ఆత్మహత్యాయత్నానికి పాల్పడే పరిస్థితి రావడం అత్యంత బాధాకరమని మిరియం శ్రీనివాసులు పేర్కొన్నారు. ఒక విద్యార్థి కుటుంబం న్యాయం కోసం నెలల తరబడి ఆందోళన చేస్తున్న ప్పటికీ సంబంధిత అధికారులు సమస్యను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోకపోవడం తీవ్రంగా ఖండించాల్సిన విషయమన్నారు. ఈ ఘటనకు సంబంధించి విద్యార్థి మృతి కారణాలు, పాఠశాల, హాస్టల్ నిర్వహణకు సంబంధించిన అనుమతులు, భద్రతా ప్రమాణాలు, యాజమాన్యం, సిబ్బంది పాత్ర తదితర అంశాలపై ఉన్నతస్థాయి, నిష్పక్షపాత విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. అధికారుల నిర్లక్ష్యంపై జిల్లా కలెక్టర్ వెంటనే దృష్టి సారించి, బాధ్యులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా విద్యాశాఖకు సంబంధించిన అధికారులు తమ బాధ్యతలను నిర్వర్తించడంలో విఫలమైతే దాని పై సమగ్ర విచారణ జరిపించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఈ ఘటన పై వెంటనే స్పందించి, బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని మిరియం శ్రీనివాసులు కోరారు. విద్యార్థుల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాలలు, హాస్టళ్ల నిర్వహణపై అధికారులు కఠినంగా పర్యవేక్షించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తౌశిక్ కుటుంబానికి న్యాయం జరిగే వరకు 139 బీసీ కులాల జేఏసీ బాధిత కుటుంబానికి అండగా ఉంటుందని మిరియం శ్రీనివాసులు స్పష్టం చేశారు.